నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 21 నవంబర్ 2025 14 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# ఇక మీదట..
# మీ సేవ.. మీ.. మొబైల్‌లోనే!



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వము ప్రజలకు పెద్ద శుభవార్తను అందించింది. ఇకపై కాస్ట్, ఇన్‌కమ్, రెసిడెన్స్ వంటి ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీసేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా నేరుగా ఫోన్‌లోని వాట్సాప్ ద్వారానే పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ నూతన డిజిటల్ సేవలను ఇటీవల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు మరింత పారదర్శక, వేగవంతమైన, సులభమైన సేవలు అందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ వ్యవస్థలో 80969 58096 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపితే, సర్టిఫికెట్ల దరఖాస్తు, స్టేటస్ చెక్, ఆమోదం లేదా నిరాకరణ సమాచారం, చివరికి సర్టిఫికెట్ డౌన్‌లోడ్ వరకు అన్నీ వాట్సాప్‌లోనే పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుంది.

- వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్ల జారీ ప్రారంభం
- సేవలో 8096958096 వాట్సాప్ నంబర్

2లో

## పోలీసులపై పెరిగిన భరోసా..
# డయల్ 100' అద్భుత విజయం!

- ఆపదలో మేమున్నామంటూ ఒక్క కాల్‌తో ముందుకొస్తున్న కరీంనగర్ పోలీసులు
- కరీంనగర్ కమీషనరేటులో విజయవంతంగా అమలవుతున్న "నేర నివారణాత్మక పోలీసింగ్"
- 10 నెలల్లో 43 వేల మందికి తక్షణ సాయం
- మహిళల్లో పెరిగిన చైతన్యం - ధైర్యంగా ఫిర్యాదులు
- నేరాల నియంత్రణలో 'బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్' భేష్
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"ఆపదొస్తే 100కి కాల్ చేయండి.. పోలీసులు క్షణాల్లో మీ ముందుంటారు.." అనే నినాదం కరీంనగర్ కమీషన రేటులో వందశాతం అమలవుతోంది. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం రెట్టింపయ్యింది. ఏ చిన్న సమస్య వచ్చినా, అర్ధరాత్రి ఆపద వచ్చినా 'డయల్ 100' ఆపద్బాంధవుడిలా మారుతోంది. జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ, బ్లూ కోల్ట్స్ సిబ్బంది అంకితభావం వెరసి.. గడిచిన 10 నెలల్లో (మిగతా 2లో)





## స్థానిక సంస్థ ఎన్నికలు
# సమర్థవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో



# ఇక మీదట మీ సేవ.. మీ మొబైల్‌లోనే!

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

దరఖాస్తుదారులు ఇకపై పదేపదే మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంట్లోనే, పనుల మధ్యలోనే అవసరమైన పత్రాలను పొందగలరు. ప్రజల సమయం, ప్రయాణ ఖర్చు ఆదా కావడం, దరఖాస్తు ప్రక్రియలో అవాంఛిత ఆలస్యం తగ్గడం ఈ సేవల ప్రధాన ప్రయోజనాలు. తెలంగాణ డిజిటల్ గవర్నెన్స్ దిశగా ఇది మరో ముందడుగుగా నిలుస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.మెటా, మీసేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మీసేవ సర్వీసెన్ ఆన్ వాట్సప్ ను అందుబాటులోకి తెచ్చింది.మీసేవ ద్వారా అందించే 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580 కి పైగా పౌర సేవలను తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ఈ సేవలు ఆంగ్లంలో అందుబాటులో ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకూ సేవలకు విస్తరించనున్నారు.

# పోలీసులపై పెరిగిన భరోసా.. డయల్ 100' అద్భుత విజయం!

**(మొదటి పేజి తరువాయి)**

(జనవరి 1, 2025 నుండి అక్టోబర్ 31, 2025 వరకు) ఏకంగా 43,105 మంది బాధితులకు పోలీసులు అండగా నిలిచారు. ఇది కేవలం సంఖ్య మాత్రమే కాదు.. 43 వేల సార్లు పోలీసులు ప్రజల చెంతకు చేరి వారికి భరోసా కల్పించిన వైనం.



**- సమస్య చిన్నదైనా.. స్పందన వేగవంతం:**

గతంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితుల నుండి, నేడు ఫోన్ చేస్తే చాలు పోలీసులు ఇంటి ముందే వాలతున్నారంటే 'డయల్ 100' ఎంత విజయవంతమైందో అర్థం చేసుకోవచ్చు.మొత్తం కాల్స్‌లో అత్యధికంగా 22,830 కాల్స్ చిన్న చిన్న తగాదాలు, న్యూసెన్స్ (%హ్ట్రవతీం/చీబఱఖఅఎవ%) వంటి వాటికి సంబంధించినవే ఉన్నాయి. దీన్ని బట్టి గొడవ పెద్దది కాకముందే పోలీసులు జోక్యం చేసుకుని, కౌన్సిలింగ్ ఇచ్చి శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టమవుతోంది.

**- మహిళల్లో వెల్లువెత్తిన ధైర్యం:**

మహిళా భద్రత విషయంలో జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఒకప్పుడు వేధింపులను మౌనంగా భరించే మహిళలు, ఇప్పుడు ధైర్యంగా డయల్ 100ని ఆశ్రయిస్తున్నారు. గత పది నెలల్లో 5,641 మంది మహిళలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తెచ్చారు. దీనివల్ల ఎంతోమంది మహిళలకు తక్షణ రక్షణ లభించడమే కాకుండా, నేరస్థులకు పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేయగలిగారు. ఈ చైతన్యం మహిళా సాధికారతకు నిదర్శనం.

**- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత సేవలు:**

అర్బన్ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ డయల్ 100 సేవలు విస్తృతం అయ్యాయి. అత్యధిక జనసాంద్రత కలిగిన కరీంనగర్ టూ టౌన్ (5,176 కాల్స్), కరీంనగర్ వన్ టౌన్ (5,006 కాల్స్) పరిధిలో పోలీసులు రికార్డు స్థాయిలో సేవలు అందించారు. కరీంనగర్ నగర శివార్ల పరిధిగాగల కొత్తపల్లి (3,803), కరీంనగర్ రూరల్ (3,486) స్టేషన్ల పరిధిలోనూ ప్రజలు పోలీసు సేవలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు.

**- ప్రాణదాతలుగా పోలీసులు:**

కేవలం నేరాలే కాదు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రజలు అంబులెన్స్ కంటే ముందు 100కే కాల్ చేస్తున్నారు. ఇలా 2,288 రోడ్డు ప్రమాద ఘటనల్లో పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి ఎంతోమంది ప్రాణాలను కాపాడారు. అలాగే 561 ఆత్మహత్యాయత్న ఘటనల్లో సమయానికి స్పందించి నిండు ప్రాణాలను నిలబెట్టారు.మొత్తంగా చూస్తే.. కరీంనగర్ జిల్లాలో 'డయల్ 100' అనేది కేవలం ఒక నంబర్ కాదు, అది ప్రజల రక్షణ కవచం అని ఈ గణాంకాలు ఘంటాపథంగా చెబుతున్నాయి.

**- కొన్ని ఉదాహరణలు**

1. కొత్తపల్లి మండలం బావుపేటలో కుటుంబ గొడవలతో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన సన్నీ (దయాసాగర్) అనే యువకుడిని కానిస్టేబుల్ విజయరావు రక్షించారు. గత జూన్ నెలలో 01వ తేదీన ఆదివారం డయల్ 100 సమాచారం అందగానే ఘటనా స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్, యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి అతన్ని సురక్షితంగా కిందకు దించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ విజయరావును అప్పటి ఎస్సై సాంబమూర్తి అభినందించారు.




2. కుటుంబ సమస్యలతో శనివారం అర్ధరాత్రి ఎల్ఎండీ డ్యామ్ వద్ద ఆత్మహత్యకు యత్నించిన వేల్పుల సంపత్ (39) అనే వ్యక్తిని బ్లూ కోల్ట్స్ హెూంగార్డు మామిడిపల్లి శ్రీనివాస్ సమయస్ఫూర్తితో కాపాడారు. బాధితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను సీపీ గౌష్ ఆలం అభినందించారు.

**ప్రజల నమ్మకానికి నిదర్శనం - ఈ అంకెలే సాక్ష్యం!**

(01.01.2025 నుండి 31.10.2025 వరకు)
మొత్తం అందిన పిలుపులు: 43,105
చిన్న సమస్యలు, న్యూసెన్స్ పరిష్కారం (Others): 22,830

- వ్యక్తిగత తగాదాల నివారణ (Bodily Offences): 8,754
- మహిళలకు రక్షణగా (Women Safety): 5,641
- ఆస్తి రక్షణలో (Property Offences): 3,031
- క్షతగాత్రులకు సాయం (Accidents): 2,288
- ప్రాణాలను కాపాడినవి (Suicide Attempts): 561,

కమీషనరేట్ వ్యాప్తంగా ఈ పదినెలల్లో డయల్ 100 ద్వారా అత్యధిక సేవలు అందించిన మొదటి మూడు పోలీసు స్టేషన్లు వరుసగా: కరీంనగర్ టూ టౌన్ (5,176) కరీంనగర్ వన్ టౌన్ (5,006)కొత్తపల్లి (3,803)

**- పోలీసు కమీషనర్ గౌష్ ఆలం వివరణ - విజ్ఞప్తి:**

న్యూసెన్స్ కాల్స్ ఎక్కువగా రావడం ఆందోళనకరం, "డయల్-100" సేవలు ప్రజల అత్యవసర సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత కీలకమైనది. అయితే, మొత్తం 43,105 కాల్స్‌లో, 22,830 కాల్స్ న్యూసెన్స్, పునరావృత కాల్స్‌గా నమోదవడం పోలీసు విభాగానికి భారంగా మారుతోంది. ఈ కాల్స్ వల్ల నిజమైన అత్యవసర ఫిర్యాదులపై స్పందనలో ఆలస్యం ఏర్పడే అవకాశం ఉన్నదాని సీపీ తెలిపారు. "డయల్-100" సేవలను అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించండి. అవాస్తవ లేదా అప్రయోజక కాల్స్ చేయవద్దు" అని సీపీ గౌష్ ఆలం ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు

**- నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా - ట్రాఫిక్ ఎస్సై సహదేవ్ సింగ్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రోడ్డు పై వాహనాలు నిబంధనలు పాటించకుండా నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై సహదేవ్ సింగ్ అన్నారు. మండలం లోని పెద్దకల్వల వద్ద వాహనాలను తనిఖీ చేసి నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా వేసి, నంబర్ ప్లేట్ లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. హెల్మెట్ శ్రీ రామ రక్ష అని అన్నారు. వాహనలకు ధృవ పత్రాలు తప్పక ఉండాలని అన్నారు.



# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్వో వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి కేటీఆర్ ఆర్థిక సాయం

**- పెళ్లి కూతురు శ్రీయకు రూ. 1లక్ష అందజేసిన నాయకులు**

**సూర్య గంభీరావుపేట**



పేదింటి పెళ్ళికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ రూ. 1లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన దానవేని లక్ష్మణ్ భార్య విజయ గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. అప్పుల బాధతో లక్ష్మణ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లాడు. అప్పుల బాధతో ఈనెల 23న తిరగాల్సిన కూతురు శ్రీయ పెళ్లికి రాలేకపోతున్నాడు. బంధువుల సహకారంతో జరుగుతున్న పేదింటి వివాహానికి కేటీఆర్ లక్ష రూపాయలు సమకూర్చారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ కులముల బాలరెడ్డి ఎర్రం అంజిరెడ్డి సురేందర్ భాస్కర్ సతీష్ లక్ష్మి నారాయణ శ్రీనివాస్ మల్లారెడ్డిలు పెళ్లికూతురు శ్రీయకు నగదును అందించారు.



## కొనసాగిస్తారా......! తొలగిస్తారా....!!

ప్రజల సౌకర్యార్థం లైబ్రరీ ఎదురుగా మున్సిపాలిటి ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్ నిరుప యోగంగా మారిందని, ప్రజలకు పనికి రాకుండా ఉందని... దానిని రిపేర్ చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తారా...? లేక తొలగిస్తారా...? అని సంబంధిత అధికారులను హుజురాబాద్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**సూర్య, హుజురాబాద్**

# భీమన్న ఆలయ భద్రత మరింత బలోపేతం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - నిఘా వ్యవస్థలు ప్రారంభించిన ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, 5 డోర్ ఫ్రేమ్



మెటల్ డిటెక్టర్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని విప్ అధికారులకు సూచించారు. భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఏఈఓలు బ్రహ్మంగారి శ్రీనివాస్, విజయకుమారి, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిసి విద్యార్థులు ఉపకార వేతనాలకై ధరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య,ఇల్లంతకుంట**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బిసి ఇబిసి ప్రభుత్వ పాఠశాలలలో 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజారుకై దరఖాస్థులు చేసుకోవాలని మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు.సంవత్సరంకు రూ.4 వేలు రానున్నట్లు, అందుకుగాను విద్యార్థుల కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్,స్టూడెంట్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల జాయింట్ బ్యాంక్ అకౌంట్,విద్యార్థుల 5 పాస్ ఫోర్ట్ సైజు ఫొటోస్‌లతో కూడిన దరఖాస్తులు చేసుకోవాలని,ఏదేని సమాచారం కోసం ప్రధానోపాధ్యాయులకు సంప్రదించాలని సూచించారు.

## రాజన్న ఆలయంలో పాము ప్రత్యక్షం...

**- చాకచక్యంగా పట్టుకున్న స్నేక్ క్యాచర్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం మరోసారి పాము ప్రత్యక్షమైంది. ఆలయానికి బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీస్ సిబ్బంది తాత్కాలికంగా పార్వతీపురంలోని 13 ఏ, బి గదులలో బస చేస్తుండగా, పాము సంచరిస్తుండడాన్ని గుర్తించారు. దీంతో స్థానికంగా ఉన్న స్నేక్ క్యాచర్ జగదీష్‌కు సమాచారం ఇవ్వడంతో, వెంటనే అక్కడికి చేరుకున్న స్నేక్ క్యాచర్ జగదీష్ పామును పట్టుకొని ఆటవిక ప్రాంతంలో వదిలిపెట్టాడు. ఇటీవల ఆలయ పరిసర ప్రాంతాలలో తరచూ పాముల సంచారం స్థానికులు, భక్తులు, సిబ్బందిని ఆందోళనకు గురిచేస్తోంది. తరచూ పాముల బెడద ఉండడంతో, స్నేక్ క్యాచర్ జగదీష్‌ను కాంట్రాక్ట్ ఉద్యోగిగా నియమించాలని భక్తులు అభిప్రాయపడుతున్నారు.



## అర్ బి ఎస్ కే అధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఆదర్శ పాఠశాలలో అర్ బి.ఎస్.కే అధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సంధ్య రాణి, సాయి కిరణ్ మాట్లాడుతూ.. పాఠశాలలో 450 మంది విద్యార్థులు రక్త పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశామని తెలిపారు. మంచి నీళ్ళు త్రాగాలి, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్స్‌పాల్ అనుష, పిడి ప్రతాప్ కుమార్, ఏఎన్ఎంలు గౌరీ, అంజలి, ఆశ వర్కర్లు చంద్రకళా ఉన్నారు.

## న్యూ ఢిల్లీ ఎన్సీడీసీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో కొండూరు

**- సమావేశంలో పాల్గొన్న న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**



న్యూఢిల్లీలో కేంద్ర హెూంశాఖ, సహకార శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన 92వ ఎన్సీడీసీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొన్నారు. జమ్మూ కాశ్మీర్ లడక్, ఈశాన్య ప్రాంతాల్లో కొత్త కార్యాలయాల ఏర్పాటు, నీలి ఆర్థిక వ్యవస్థ ప్రోత్సాహం పాడి మత్స మహిళా సహకార సంఘాల బలోపేతంపై చర్చలు జరిగాయని కొండూరు తెలిపారు. ఎన్సీడీసీ యొక్క శ్రేయస్సుతో సహకారం లక్ష్యానికి ఇది మరింత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలు దళితులకు అందకుండా కుట్రలు చేస్తున్న అగ్రవర్ణ కుల నాయకులు

**- ఏమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్**

**సూర్య. ఇల్లంతకుంట**



ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ నాయకు లు ఇల్లంతకుంట మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళితులు లబ్దిపొందకుండా కుట్ర రాజకీయాలు చేయడం సరైంది కాదని రాజన్న సిరిసిల్ల ఏమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన పథకాలను దళితులు లబ్ది పోందకుండా,దళితులను ఆర్థికంగా, రాజకీయంగా అణచివే యాలని చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వ్యక్తి గత స్వార్థ రాజకీయ లబ్ది కోసం పార్టీలు మారుకుంటూ పేదప్రజలను బానిసలుగా చూడడం, దళిత ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజ కవర్గంలో దళిత నిరుపేద కుటుంబాలకు చెందిన వారిపై అగ్రవర్ణ నాయకులు కుట్రలు చేయడం చాలా సిగ్గు చేటని అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ నిరుపేద దళిత కుటుంబాలకు న్యాయం చేయడానికి కృషి చేయాలనీ కోరారు.లేనియేడల రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటు ధ్వారా తగిన గుణపాఠం చెప్పడానికి దళితులను ఏకం చేసి ఉద్యమాలు చేపడుతామని వెనకాడబోమని హెచ్చరించారు.

## రహీంఖాన్ పేట మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ సబ్జెక్ట్ భోదించుటకు దరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య ఇల్లంతకుంట**

మండలంలోని రహీంఖాన్ పేట మోడల్ స్కూల్లో గంటల ప్రాతిపాధికన ఇంగ్లీష్ సబ్జెక్ట్ 9,10,11,12 తరగతులకు భోదించుటకు ఉపాధ్యాయులు కావాలని ప్రిన్సిపాల్ గంగాధర్ గురువారం ప్రకటనలో కోరారు. అందుకు అర్హులు ఈ నెల 25వ తేదీ లోపు దరఖాస్తులు చేయనుకోవాలని, వారికి మరుసటి రోజైన 26 తేదీన ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తు అభ్యర్థులు ఇంగ్లీష్ సబ్జెక్ట్ నందు పిజీ, బి.ఏడ్ పూర్తి చేసి వుండాలని సూచించారు.

## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**- ఆటో కార్మికుల కష్టం గుర్తింపు పై హర్షం**


**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై కేటీఆర్ చిత్రపటానికి మండల ఆదర్శ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పాలాభిషేకం నిర్వహించారు. ఆటో డ్రైవర్ల అందరికీ ప్రమాద బీమా కడతానని కేటీఆర్ హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ కెసిఆర్ కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ...ఆటోలు నడవక రాష్ట్రంలో దాదాపు 170 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఈ బాదుల్లా ఖాన్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్, నాయకులు దయాకర్ రావు, ముచర్ల మల్లేశం యాదవ్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ముదిరాజ్ సంఘం ఎన్నికలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల ముదిరాజ్ సంఘం ఎన్నికలు జిల్లా ముహదిరాజ్ సంఘం నాయకులు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,దేవుని నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.నూతన అధ్యక్షునిగా బోర్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా బొజ్జ దేవరాజు, ఉపాధ్యక్షుడిగా మల్ల బోయిని ఆనందం, సహాయ కార్యదర్శి భీమరి రాములు, కార్యదర్శి పోచయ్య కోశాధికారి వెంకటేశం, సలహాదారులు పసుపుల తిరుపతి, కాటు మల్లేశం, రెడ్డవేని మల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పోతారం లింబాద్రికి అందజేశారు. రూ. 21,500 విలువైన ఈ చెక్కును పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు కుమార్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో జోగాపూర్ విద్యార్థి ప్రతిభ

**సూర్య చందుర్తి**




రాజన్న సిరిసిల్లలో జరిగిన జిల్లా స్థాయి ఇన్నోవేషన్ మేళాలో చందుర్తి మండలం జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బొల్లం శ్రీవిన్ ప్రథమ బహుమతి సాధించి 3000 రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక, ప్రశంస పత్రం అందుకున్నాడు. గైడ్ టీచర్ మేడికాల అంజయ్య నేతృత్వంలో శ్రీ విన్ చిన్న యంత్రాన్ని తయారుచేసి ప్రదర్శించినందుకుగాను ఉన్నత పాఠశాలల విభాగంలో సుస్థిర వ్యవసాయంఅనే ఉప అంశంలో ఈ బహుమతి లభించింది. గైడ్ టీచర్ అంజయ్య మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా వరి లేదా గోధుమ పంట నుండి వడ్లు, గోదుమలు సులువుగా వేరు చేయవచ్చు. హార్వెస్టర్ ఖర్చులు ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో ఈ యంత్రం ద్వారా తేలికగా చాలా తక్కువ ఖర్చుతో పంటలను కుప్ప నూర్చవచ్చుఅన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు మహేష్, జావిద్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నరసయ్య విద్యార్థిని,గైడ్ టీచర్‌ను అభినందించారు.

### యావర్ రోడ్డు విస్తరణకు

# అడ్డంకిగా మారిన అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**- అవుట్ లెట్ కోసం స్థలం పొంది వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు**

**- జగిత్యాలలో సర్వే నంబర్ 138లో 20 గుంటలు ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



యావర్ రోడ్డు విస్తరణకు ప్రధాన అడ్డంకిగా మారిన అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఈ నిర్మాణాలను తొలగించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ అధికారులు జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో సామాన్య ప్రజలు అక్రమ కట్టడాలు చేపట్టారు అని తొలగించడానికి వెళ్తారు కానీ మున్సిపల్ అధికారులకు జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్ పైన నిర్మాణం చేసిన అక్రమ కట్టడాలు కనిపించడం లేదా ఎందుకు తొలగించడానికి వెళ్లరు సామాన్యులు మాత్రమే కనిపిస్తార అక్రమదారులు కనిపించర అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల పట్టణ మున్సిపాలిటీకి చెందిన సర్వేనెంబర్ 138లో గల భూమి 1952 సంవత్సరంలో పెట్రోల్ డీజిల్ కిరోసిన్ అవుట్ లెట్ ఏర్పాటు కోసం మాత్రమే 20 గుంటల భూమి దారం వీర మల్లయ్యకు మున్సిపల్ నుండి కేటాయించారు. కానీ ఆ స్థలాన్ని అవుట్ లెట్ కోసం కాకుండా ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టాన్ని ఉల్లంఘించడం అవుతుంది అన్నారు. ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు 2004 సంవత్సరంలో అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. దీంతో ఆక్రమణదారులు హైకోర్టులో రిట్ పిటిషన్లు వేశారు అన్నారు. విచారణ జరిపిన న్యాయస్థానం 2008లో తీర్పును ఇస్తూ ఆక్రమణదారులు యాజమాన్య హక్కులు నిరూపించుకోవాల్సిందిగా సూచించింది. కానీ ఆ తర్వాత అక్రమణదారులు యాజమాన్య హక్కులకై కోర్టును ఆశ్రయించలేదన్నారు. కిబాల అని పేర్కొనబడే ఒక డాక్యుమెంట్ జిరాక్స్ కాపీని మాత్రమే కోర్టు ముందు ఉంచారు. కిబాల అనేది సృష్టించబడిన డాక్యుమెంటా? వ్యాలిడిటీ ఏంటి కిబాల అనేది కొన్ని కండిషన్స్ ఆధారంగా ల్యాండ్ అసైన్ చేస్తూ ఇచ్చిన డాకుమెంట్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా సదరు సర్వేనెంబర్ లోని అన్యాక్రాంతానికి గురైన భూమి విషయంలో కలెక్టర్ ఎంక్వయిరీ వేశారు అని చెప్పారు. మున్సిపల్ భూమి తిరిగి వెనక్కి తీసుకోవడంలో లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నట్లుగా కలెక్టర్ చెప్పినట్టు పేర్కొన్నారు. 2008లో డివిజన్ బెంచ్ తీర్పు ఆధారంగా ఆక్రమణదారులు కోర్టులో యాజమాన్య హక్కులు నిరూపించుకోవాల్సి ఉంది. కానీ కోర్టును ఆశ్రయించకుండానే 2008 తర్వాత అదే స్థలంలో మరికొన్ని వాణిజ్య నిర్మాణాలను చేపట్టారు. నివాసస్థలంగా పేర్కొంటూ తీసుకున్న అనుమతులు ఉల్లంఘించి కమర్షియల్ నిర్మాణాలు చేశారు. డివిజన్ బెంచ్ యాజమాన్య హక్కులను కల్పించలేదు. కేవలం అక్కడ ఉన్న నిర్మాణాలను తొలగించవద్దని మాత్రమే సూచించింది. అంతేకాని కొత్త నిర్మాణాలను చేపట్టాలని చెప్పలేదు. యాజమాన్య హక్కులు నిరూపించుకోకుండా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కమిషనర్ల పై చర్యలు తీసుకోవాలి అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్, గాజేంగి నందయ్య, సిరాజుద్దీన్ మన్సూర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదా?

**- బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వస్తే కండువా కప్పడానికి మేము సిద్ధం**

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారలేదు అంటున్నారు కాబట్టి ఇప్పుడే జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి రావాలి. మీకు కండువా కప్పడానికి సిద్ధంగా ఉన్నాం. మా సవాల్‌ని స్వీకరించి రాగలరని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జగిత్యాల నియోజకవర్గం బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త నారపాక రవీందర్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు బిఆర్ఎస్ కండువా కప్పడానికి ప్రయత్నిస్తే పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు అంటారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదంటారు. పార్టీ మారకపోతే బి ఆర్ ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొను. మా పార్టీ కార్యకర్తలతో తిరుగు అని సవాల్ విసిరారు. మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారు బిఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి అనర్హత వేటు పడుతుంది. నేను కాంగ్రెస్‌లో చేరలేదు సభ్యత్వం తీసుకోలేదు. బిఆర్‌యస్ పార్టీలోనే ఉన్నాను అంటున్నారు. బిఆర్‌యస్ పార్టీ మీటింగ్‌లకు రావాలి అన్నారు. మేము సవాల్ విసురుతున్నాం మీరు వచ్చి కండువా కప్పుకోవాలి లేదంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసారి బాబు, పాక్స్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, అర్బన్, రూరల్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, ఆయిల్నేని ఆనంద్ రావు, నాయకులు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, నీలి ప్రతాప్, హరీష్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**- నూతన గృహప్రవేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలో లబ్ధిదారులు కుంటాల శకుంతల ప్రతాప్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురువారం చేపట్టగా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం లబ్ధిదారులకు ఆడబిడ్డ కానుకగా చీరసారే అందజేసిన జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు నడిచేది ప్రజా ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలో ఇళు లేని నిరుపేదలకు ఇందిర గృహాలు ఇవ్వడమే లక్ష్యంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను అందజేస్తున్నామని మూడు విడుతల వారికి గృహాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నిధులను మంజూరు చేస్తుందని జువ్వాడి అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, నాయకులు గంగాధర్, చింతకుంట సాయిరెడ్డి, సంజీవరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాస్, హన్మక్క, పద్మ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించాలి**

**- అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత**

**సూర్య ఎండపల్లి/ వెల్గటూర్**



ఉమ్మడి వెల్గటూర్ పరిధిలో ఎండపల్లి గుల్లకోట, అంబారి పేట్ గ్రామాలు అలాగే వెల్గటూర్ మండలం శాఖాపూర్, ముక్కట్రావ్ పేట్, సంకెనపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూరు, ఎండపెల్లి తహశీల్దార్లు, శేఖర్, ఏ అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గురువారం ముగింపు సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయసంస్థ బి. రాజ గౌడ్ జ్యోతి ప్రజ్వలనం చేసి ముగింపు సమావేశాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాము హాజరైనారు. గత వారం రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు గ్రంథాలయం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదువుకునే అలవాటు చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధికారులు, స్థానిక పుర ప్రముఖులు, వివిధ పాఠశాల, కళాశాలలకు సంబంధించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**సూర్య కోరుట్ల**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో పోలీస్ కళాబృందంవారు సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, మూఢనమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్‌ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయి నట్టైతే 1930 నంబర్‌కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 21 నవంబర్ 2025




# నాణ్యమైన బొగ్గు సరఫరాకు పటిష్ట చర్యలు

**- వినియోగదారుల విజయమే సింగరేణి విజయం**

**- బొగ్గు నాణ్యత వారోత్సవాల ముగింపు సభలో సీఎండీ నూనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ బొగ్గు వినియోగదారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని, బొగ్గు రక్షణతో పాటు నాణ్యతకు సమ ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారుల వాణిజ్య విజయాలను తమ విజయంగా భావిస్తోందని సీఎండీ నూనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. సింగరేణిలో బొగ్గు నాణ్యతను పెంచడానికి పటిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన నాణ్యత వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సింగరేణి తో పాటు ప్రతి కంపెనీ నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని గమనించిన సింగరేణి బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో తాము నిర్వహించిన సమావేశాల్లో



వినియోగదారులు పేర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ముఖ్యంగా నాణ్యత పెంపుదల తో పాటు బొగ్గు ధరలు, పెనాల్టీలను కూడా తగ్గించడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా సింగరేణి నుంచి బొగ్గును స్వీకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగరేణి విజయం వినియోగదారుల విజయం అని పేర్కొన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరాకు సింగరేణి వ్యాప్తంగా నియమించిన నాణ్యత విభాగం అధికారులు, ఏరియా జీఎంలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ బదావత్ వెంకన్న జాదవ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నాణ్యత ప్రమాణాలకు తీసుకున్న చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ బొగ్గు వినియోగదారుల సంస్థలు ఎన్టీపీసీ, తెలంగాణ జెన్కో, ఏపీ జెన్కో కర్ణాటక పవర్ కార్పొరేషన్ తదితర సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. నాణ్యత పెంపుదలకు సింగరేణి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. నాణ్యత ప్రమాణాలను పాటించిన శ్రీరాంపూర్, రామగుండం-2, మందమర్రి ఏరియాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అందజేశారు. వినియోగదారులకు జ్ఞాపికలను అందజేశారు. డైరెక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, కార్పొరేట్ క్వాలిటీ జనరల్ మేనేజర్ కె.వెంకటరమణ, జీఎం(కో-ఆర్డినేషన్)టి. శ్రీనివాస్, ఏరియాల జీఎంలు, రీజినల్ క్వాలిటీ జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ ఉత్తమ చైర్మన్ గా శ్రీగిరి శ్రీనివాస్

**సూర్య - సుల్తానాబాద్**




72వ సహకార వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఉత్తమ చైర్మన్ అవార్డు అందుకున్నారు. తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ కార్యాలయంలో గురువారం శ్రీగిరి శ్రీనివాస్ కు ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపిక ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. సంఘం సభ్యులు 2103 నుండి 3530 మందికి పెరిగగా, ఎస్ఏఓ లోన్స్ 4 కోట్లు 11 లక్షల నుండి 13 కోట్లకు పెరిగాయని, .ఎల్టీ లోన్స్ 3 కోట్లు 65 లక్షల నుండి 28 కోట్లకు పెరిగాయని, నూతనంగా 4 గోదాములు నిర్మించబడ్డాయని, 13 గదులతో షాపింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, ఐఎస్ఐ, వాటర్ ప్లాంట్ వ్యాపారం విజయవంతంగా కొనసాగిస్తున్నామని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా 6% డివిడెండ్ రూపంలో మొత్తం 75 లక్షలు సంఘ సభ్యుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసామని, సిబ్బంది సంఖ్య 3 నుండి 13 మందికి పెంచామని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు 3 నుండి 10కి విస్తరించబడ్డాయని తెలిపారు. సభ్యుల సహకారం, సంఘం పట్ల ఉన్న విశ్వాసం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని, ఈ అవార్డు మొత్తం సంఘానికి లభించిన గౌరవమని, సంఘ అభివృద్ధికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, కెడీసీసీబీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు, సహకార శాఖ అధికారులకు, బ్యాంక్ అధికారులకు, సంఘ పాలక వర్గ సభ్యులకు, సిబ్బందికి, రైతులకు శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

**-ఎమ్మెల్యేకు బిజెపి నేతల వినతి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



హిందూ హృదయసామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ బిజెపి నేతలు స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావును గురువారం కలిసి వినతిపత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు మాట్లాడుతూ, తనరాజ్య సంరక్షణ, ప్రజలకోసం నిరంతరంతపించిన వీరుడిగా శివాజీ ప్రఖ్యాతి గడించారన్నారు. తాను నమ్మిన హిందూ ధర్మంకోసం ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా, తల్లి జిజియామాతకు ఇచ్చిన మాటను నిలబెట్టి మొఘలు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని గుర్తుచేశారు. అటువం టి ధీశాలీ విగ్రహాన్ని జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసుకున్నట్లయితే భావిభారత యువ తకు స్ఫూర్తిగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లికి వన్నె తెచ్చే విధంగా విగ్రహం ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యేకి సూచించారు. అనంతరం మున్సిపల్ కమీషనరు ఆకుల వెంకటేషుకి సైతం వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయ కులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపతరావు, వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్, మేకల శ్రీనివాస్, వాళ్ళే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రాజన్న పటేల్, ఉప్పు కిరణ్, మహంత కృష్ణ, గుడ్ల సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీనివాస్, గాదాసి సతీష్, శిలారపు మహేష్, బండి రాజశేఖర్, కుక్క అంజి, ఆనంద్ రావు, శానగొండ సంపత్ చారి, మొసంపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

## గెస్ట్ హౌస్ కాంట్రాక్టు కార్మికులకు దుస్తుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని రామగిరి గెస్ట్ హౌస్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్ గురువారం రోజున బట్టల పంపిణీ చేయడం జరిగింది. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పాల్గొని, వారి చేతుల మీదుగా నూతన దుస్తులు కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ లు మేకల రాంచందర్ , నాం సాని సునీల్ కుమార్, కార్మికులు బిల్లా రాజు కుమార్, రవి, ధర్మల వెంకటేష్, పున్నం మణి తేజ, శ్యామ్, మనోహర్, కే.స్వామి, ఎం.లక్ష్మి, కే.లక్ష్మి, స్వప్న, ఎం.రాజేశ్వరి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.మండల అధ్యక్షునిగా కనుకుంట్ల నారాయణ, గౌరవాధ్యక్షులుగా బొట్ల రాజు, ఉపాధ్యక్షులుగా కవంపల్లి శ్రీనివాస్ ,గుర్రం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గోగుల రాజు, సహాయ కార్యదర్శి బుర్ర రాజమౌళి, తీట్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా దేవండ్ల శివ, కోశాధికారిగా ఉపేంద్ర, కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల లక్ష్మీ నరసయ్య, జల్లి లచ్చయ్య ,కవ్వంపల్లి లింగయ్య, రాకపాలెం మనీ రెడ్డి, గోస్కి తిరుపతి ,ఆకుదారి భూమయ్య ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్జీ-3 డివిజన్ లో పర్యటించిన సిహెచ్ పి జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ సిహెచ్ పి విభాగం జనరల్ మేనేజర్ ఎస్.వి. రామమూర్తి గురువారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. నూతనంగా కార్పొరేట్ సిహెచ్ పి ల విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జిఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఏరియా లోని సిహెచ్ పి ని సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, సిహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**- అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు**

**- ముత్తారం ఎస్.ఐ రవికుమార్ హెచ్చరిక**

**సూర్య ముత్తారం**



ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు. ముత్తారం మండలంలోని మానేరు నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ రవికుమార్ హెచ్చరించారు. గురువారం ఉదయం పోలీసులు ఖమ్మంపల్లి గ్రామ పరిసరాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామానికి చెందిన పన్నాల సురేష్ అనే వ్యక్తి అక్రమంగా తన ట్రాక్టర్ లో ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డాడని, అతని వద్ద ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయని అడుగగా లేవని తెలపడంతో వెంటనే ట్రాక్టర్ ను పోలీసు స్టేషన్ కి తీసుకొవచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా మండలంలో ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## మృతునికి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన మెతుకు మల్లయ్య ఇటీవల మరణించగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి సహకారంతో 25 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాబు సతీష్, ఆకుల బాపు,, టెక్కం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో మావోయిస్టులను హతం చేయడం దుర్మార్గం

**- నక్సలైట్లు ఉంటే దేశాన్ని దోచుకోవడం వీలు కాదని ఎన్కౌంటర్ చేపిస్తున్నారు**

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీకి సిద్ధం**

**- సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

చిగురు మామిడి మండల కేంద్రంలోని సిపిఐ మండల సమితి కార్యాలయం ముస్కురాజిరెడ్డి స్మారక భవన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో దేశంలో భూస్వాముల,పెత్తందారుల, దేశ్ ముక్ చేతుల్లో పరిపాలన కొనసాగితే,నేడు ప్రజాస్వామ్యంలో బడా బడా పెట్టుబడిదారుల, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ప్రజాస్వామ్య ముసుగులో పరిపాలన కొనసాగుతుందని, దేశంలో నక్సలైట్లు ఉంటే పెత్తందారుల ఆటలు సాగవని, దేశాన్ని అలకగా దోచుకోవచ్చని, బడాబడా కాంట్రాక్టర్ల ఇష్టానుసారంగా డబ్బు కూడా పెట్టుకోవచ్చు అని నక్సలైట్లు ఉన్నన్ని రోజులు దున్నే వాడిదే భూమి అంటూ భూమి కొరకు పోరాటం చేసి భూమిలేని నిరుపేదలకు భూమి పంచిన నక్సలైట్లను ఎన్కొంటర్ల పేరుతో చంపేస్తున్నారని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మాట్లాడే స్వేచ్ఛ ప్రశ్నించే హక్కులు కలిగాయని కానీ నేటి పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రజల హక్కులను హరిస్తున్నారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్గడ్ లో ఇతర ప్రాంతాల్లో అనేక మంది మావోయిస్టులను చంపారని, ఈనెల 27,28 తేదీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల డీజీపీ,ఐజీల సమావేశం ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో జరపాలని చూస్తున్నారని,ఆ సమావేశాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించి, ప్రధాని నరేంద్ర మోడీ ముగుస్తారని తెలిసిందని, మావోయిస్టులను పూర్తిగా అంతం చేయాలనే



కుట్ర జరుగుతుందని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు పాల్పడడం మంచిది కాదని, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన చెప్పు విసిరితే ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకో లేదంటే కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అనుమానం కలుగుతుందని, పాలకులకు నచ్చితే ఒక విధంగా నచ్చకపోతే మరొక విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య పరిపాలనలో మంచిది కాదని, ఇలాగే పరిపాలన కొనసాగితే,నియంతృత్వ ఫ్యూడల్ వ్యవస్థ మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయనే అనుమానం కలుగుతుందని,ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయన్నారు.పార్టీలు ఫిరాయించిన ఎమ్మెల్యే లపై చర్యలు లేవని,స్పీకర్‌కు ఇష్టం ఉంటే పెండింగ్ లో పెట్టడం,ఇష్టం లేకుంటే తీసివేయడం జరుగుతుందన్నారు.దేశంలోని ప్రజాస్వామ్యం నాలుగు కాలాలపాటు ఉండాలంటే ప్రగతీశీల,లౌకిక శక్తులు,వామపక్షాలు ఏకమై ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా కేంద్రం నుండి రావాల్సిన నిధులు నిలిచిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలని, రిజర్వేషన్ల పెంపు బిల్లు గవర్నర్,రాష్ట్రపతి వద్దకు పంపితే ఆ బిల్లు పెండింగ్ ఉండడం మూలంగా ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు ఎదురవుతున్నాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మరియు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైతేనే రిజర్వేషన్ల పెంపుకు సాధ్యమవుతుందని కానీ బిజెపి ఎటు తేల్చకపోవడం అన్యాయమని, రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం అన్ని పక్షాలతో పాటు బీసీ సంఘాలను ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు.కాంగ్రెస్ పార్టీతో సిపిఐ ఇప్పటికీ మిత్రపక్షంగానే ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారు పిలిస్తే చర్చిస్తామని,నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఐ ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీ చేస్తుందని, చిగురుమామిడి మండలంలో అన్ని గ్రామాల్లో సిపిఐ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని,తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభ విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రచార జాతాలు జరుగుతున్నాయని, జోడేఘాట్ లో ప్రారంభమైన జాత ఈ నెల 21న భద్రాచలంలో ముగియనుందని చాడ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,మావురపు రాజు, తేరాల సత్యనారాయణ, బూడిద సదాశివ,మండల సహాయ కార్యదర్శి పైడిపెల్లి వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,మాజీ సర్పంచ్ గోలీ బాపు రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు రాకం అంజవ్వ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలి

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమారి**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని వివిధ యాజమా న్యాల గురుకులాలలో సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహి స్తున్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గురుకుల పాఠశాల అని వేళలు విధినభ్యసిస్తున్న విద్యార్థులను శారీ రకంగా మానసికంగా ఇబ్బందిగా మారిందని,వెంటనే మార్పు చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,భోదనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని, గురుకులా లలో విధులు నిర్వహిస్తున్న గెస్ట్,పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులం దరికీ 12 నెలల వేతనం మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు పని భారం అధికంగా ఉన్నందున పారిటి స్కేల్స్ మంజూరు చేయాలని, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నైట్ డ్యూటీలలో ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనలు పునః పరిశీలిం చాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డి.ఎల్ అని వెంటనే విడుదల చేసి,పిఆర్సిని ప్రకటించాలన్నారు. సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహా యింపు కోరారు.వివిధ కేజీబీవీలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయు లందరికీ మినిమం టెన్ స్కేల్ వర్తింప చేయాలి కేజీబీవీ సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి జావిద్, జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మి లకన్ బాబు పాల్గొన్నారు.



## హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం

**- తిప్పారపు సంపత్**

**సూర్య, హుజురాబాద్**



ఆపరేషన్ ఖగార్ పేరుతో బిజెపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించిందని, మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం అని టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర కమిటి సభ్యుడికి తనతో అడివిలో రక్షణగా ఉండవలసిన వారు 28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారని అన్నారు.హిడ్మాతో పాటు అందరు దొరికారు కానీ హిడ్మాను, వారి భార్యను, ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే చీకటి పాలన చేస్తుంటే ఎవరు కాపాడుతారని అన్నారు.పీడిత ప్రజల కోసం, గిరిజన, హరిజనుల కోసం, వారికి కనీస కూడు, గుడ్డ, నీడ కావాలని గత 20 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంటే ఆ సమస్యను అమిత్ షా, మోడీ లాంటివారు పరిష్కరించకుండా ఆ సమస్యపై పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమి పాలన అని అన్నారు. కేంద్ర కమిటి సభ్యులు హిడ్మాను కావాలనే పట్టుకొని హింసించి చంపారని, ఇది బిజెపి ప్రభుత్వానికి, పీడిత ప్రజల కోసం పని చేసిన వారిని కాపాడవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఉందని, ఒకవైపు లొంగిపోవడానికి వచ్చినా కూడా వారిని చంపడం బిజెపి కిరాతక పాలనకు నిదర్శనం అన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను ఆర్ఐ రేవంత్ రెడ్డి గ్రామ పాలన అధికారి రాజేష్‌లు పట్టుకున్నట్లు తహసిల్దార్ వరప్రసాద్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్ల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కోమటి కొండాపూర్‌కు రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని తాసిల్దార్ కార్యాల యంకు తరలించినట్లు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నటువంటి ట్రాక్టర్కు 10,000 జరిమానా విధించినట్లు ఎమ్మార్వో వరప్రసాద్ తెలిపారు.

## విద్యార్థి మనోహర్ ఆవిష్కరణలకు సన్మానం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లిక్ బుక్స్, కో-చాట్ బోట్‌ను అభివృద్ధి చేసిన విద్యార్థి మోరే మనోహర్‌ను టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ గురువారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ఆవిష్కరణలు చేయాలని ఆయన అభిలాష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ, గైడ్ టీచర్ శ్రీనివాస్ రావు దేశ్‌ముఖ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షుడు కల్లూరి సంతోష్, నాయకులు గాజుల శ్రీనివాస్, చీకట్ల కుమారస్వామి, గాజుల మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎంపి ఈటల పరామర్శ

**సూర్య, వీణవంక**



మాజీ మంత్రి, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ గురువారం వీణవంక మండలం లోని ఎలబాక, గంగారం, రామకృష్ణాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఇటీవల మరణించిన, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. ఈటలతో పాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, సంపత్ రావు, మండల నాయకులు మాడ గౌతం రెడ్డి, చిన్న వెంకటేష్, ఎనగంటి శ్రీనివాస్ యాదవ్, మోటం వెంకటేష్, రాయిశెట్టి కుమార్, దాసరపు రాజు, సునీల్, నాని, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి

**సూర్య రామడుగు**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఆదాయకుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని కరీంనగర్ జిల్లాలోని తాసిల్దారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఈబీసీ విద్యార్థులకు 4000 రూపాయల స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అందరు పేదవారు కావడం వల్ల ఆదాయకుల ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడం కష్టంగా ఉంటుంది కాబట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులందరివీ అప్లికేషన్లు పూర్తి చేసి అటెస్ట్ చేసి తాసిల్దార్ కార్యాలయాలకు పంపిస్తే విద్యార్థులకు సులభం అవుతుంది అని అన్నారు. గతంలో ఉన్న కలెక్టర్ ఆదేశానుసారం పాఠశా లలకు కులం ఆదాయం సర్టిఫికెట్‌లు జారీ చేసిన దాఖలాలు ఉన్నాయ న్నారు. ఇప్పటికైనా జిల్లాలోని తాసిల్దార్లందరూ ప్రధానోపాధ్యాయుల నుండి అప్లికేషన్ ఫామ్స్ సమూహంగా తీసుకొని ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు.

## విధులకు ఆటంకం కలిగించిన యువకులపై కేసు

**- పోలీసులపై దురుసు ప్రవర్తన**

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోలీసు సిబ్బంది బ్లూ కోల్ట్ విధులలో భాగంగా డయల్ 100కు హాజరై తిరిగి పోలీస్ స్టేషన్కు వస్తుండగా రామడుగు గ్రామ బస్టాండ్ వద్ద గోనెపల్లి దినేష్ అను అతను పోలీస్ వారి వాహనాన్ని చేతులతో కొడుతూ అడ్డగించారు. వారిని అక్కడి నుంచి వెళ్ళిపొమ్మని, నడిరోడ్డుపై బర్త్డే పార్టీలు చేసుకోరాదని పోలీసులు చెప్పిన వినిపించుకోకుండా, దినేష్‌తో పాటుగా, చరణ్,కీర్తి గణేష్, శ్రీకాంత్, మూల వంశీ మరికొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతూ బర్త్‌డే పార్టీ పేరుతో శబ్దహంగామా చేస్తూ పోలీసులపై అసభ్య పదజాలంతో దూషణలు చేస్తూ పోలీసు వారు వచ్చిన వాహనాన్ని చేతులతో కొట్టి అధికారిక విధులకు ఆటంకం కలిగించారని రామడుగు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నందగిరి శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు హెచ్చరిస్తూ,"ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి" అని తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిపించుకుంటా

## - బిజెపి నేత మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

సూర్య, జమ్మికుంట

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు గెలిపించుకుంటానని మల్కాజ్గిరి ఎంపీ బిజెపి కేంద్ర కార్యవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం జమ్మికుంటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల స్థానిక ఎన్నికలు జరగలేదని దీనితో గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అభివృద్ధి లేకుండా పోయిందని కేంద్రం నుండి వచ్చే నిధులు సైతం నిలిచిపోయాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి వచ్చే డిసెంబర్లోనైనా స్థానిక ఎన్నికలు జరిపించాలని అన్నారు. 25 ఏళ్లుగా హుజురాబాద్ ప్రాంతంలో ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసి ఉన్నందున ఈ



ప్రాంతంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుండి ప్రతి గ్రామంలో సర్పంచ్ వార్డు సభ్యులు నిలబెట్టి మెజార్టీ సంఖ్యలో గెలిపించు కుంటానని స్పష్టం చేశారు. ప్రజలు తమ అభ్యర్థులను గెలిపించాలని వారితో పనిచేయించే బాధ్యత తనదేనన్నారు. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సన్నధాన్యానికి బోనస్ ఇప్పించాలని పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని పత్తి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు ప్రకటించిన పదివేల నష్టపరిహారాన్ని వెంటనే రైతులకు చెల్లించాలని ఈటెల డిమాండ్ చేశారు. తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులు మాత్రమే నియోజకవర్గంలో కనబడుతున్నాయని రెండేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాజీ సర్పంచ్ సురేందర్, రాజు, నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి నాయకులు జీడి మల్లేష్, రమాదేవి,నాయకులు పాల్గొన్నారు.

# చిన్న ఆస్పత్రులపై నియంత్రణల దెబ్బ

## - అనుమతుల భారంతో మూతపడే దశలో ఆస్పత్రులు - 'సింగిల్ విండో' విధానాన్ని అమలు చేయాలి
## - హెచ్ఆర్డీఏ సభ్యులు డాక్టర్ బండారి రాజ్‌కుమార్

సూర్య, కరీంనగర్

ప్రభుత్వ నిబంధనలు, అనుమతుల పేరిట అధికారుల వేధింపులతో చిన్న, మధ్య తరహా ఆసుపత్రులు మూసివేత దిశగా వెళ్తున్నాయని హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్డీఏ) సభ్యుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 30 పడకల లోపు ఆసుపత్రుల పరిస్థితిపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసుపత్రుల నిర్వహణకు సుమారు రెండు డజన్ల పైగా విభాగాల నుంచి అనుమతులు తీసుకోవాల్సి వస్తోందన్నారు. భూగర్భ జలాలు, మున్సిపల్, ఫైర్, పొల్యూషన్ బోర్డు, లేబర్, విద్యుత్, వాణిజ్య తదితర శాఖల అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగలేక, పరిపాలనా భారం పెరిగి ఆర్థికంగా చితికిపోతున్నారని పేర్కొన్నారు.



**- అధికారుల వేధింపులు...**

అధికారులు ఉద్దేశపూర్వకంగా దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతూ, అనవసర తనిఖీలతో వేధిస్తున్నారని రాజ్‌కుమార్ ఆరోపించారు. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అతి తక్కువ లాభాలతో సేవలు అందిస్తున్న వైద్యులకు ఇది పెనుభారంగా మారిందన్నారు. అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం తక్షణమే 'సింగిల్ విండో' విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చిన్న ఆసుపత్రుల యజమానులు, వైద్యులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఐఎంఏ, తాన మద్దతు తెలిపారు.

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణ శివారు లోని కేసి క్యాంపులో గల ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలో, చెల్పూర్ జెడ్పి ఎస్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పదివేల మంది ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి పిల్లలకు పరీక్ష ప్యాడులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. శారద, ఈ. అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు

- ఎస్ఐ కే. శ్రీకాంత్

సూర్య, తిమ్మాపూర్




మా పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను అరికట్టడం లక్ష్యంగా పలు ముందస్తు చర్యలు,అవగాహన కార్యక్రమాలు చేపట్టామని ఎస్ఐ కే. శ్రీకాంత్ తెలిపారు. ఇందులో భాగం గా ప్రధాన ప్రమాద ప్రదేశాల్లో మొత్తం 30 రోడ్ స్టాపర్లను ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించేలా, ట్రాఫిక్ క్రమశిక్షణను మరింత బలపరి చేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అదనంగా, ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆరు మానవాకార పోలీస్ డమ్మీ మోడళ్లను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసి, డ్రైవర్లలో జాగ్రత్త స్ఫూర్తి కలి గించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ తిరుపతి

సూర్య, వీణవంక



ఈ నెల 22వ తేదీ శనివారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం కోఠి, హైదరాబాద్‌లో జరిగే సమూహ యూత్ లిటరేచర్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణను వీణవంక మండల ఎస్ఐ ఆవుల తిరుపతి పోలీస్ స్టేషన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని యువ రచయితలు,కవులు కళాకారులు అందరు ఈ సాహిత్యోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ముఖ్య సలహాదారులు, గాయకులు దరిపెల్లి మురళి, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి, మల్లేష్, రాయణవేణి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మూడవ సెమిస్టర్ పరీక్ష రుసుము ప్రకటన

సూర్య, కరీంనగర్

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న అన్ని అనుబంధ కళాశాలలకు ఎంఏ,ఎంకామ్,ఎంఎస్‌డబ్ల్యు,ఎంఎస్సి కోర్సులలో మూడో సెమిస్టర్ ఫీజు గడువును విడుదల చేసింది. పరీక్షలు డిసెంబర్‌లో జరుగుతాయని తెలిపారు.పరీక్ష ఫీజు 29-11-2025 లోపు కట్టవలసిందిగా,300 రూపాయల అపరాధ రుసుముతో 03-12-2025వరకు అనుమతించినట్లు తెలిపారు.ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్లో చూడవలసిందిగా లేదా ఆయా కళాశాలలో సంప్రదించవలసిందిగా శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షలు నియంత్రణ అధికారి డి. సురేష్ కుమార్ తెలిపారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

సూర్య, గన్నేరువరం

మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో దురదృష్టవశత్తు మరణించిన టువంటి దోపాట రాజేశ్వరరావు, బామండ్ల రాజవ్వ వారి కుటుంబాలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి పరామర్శించి, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలియజేస్తూ,బాధిత ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం



లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బామండ్ల ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుంబ తిరుపతి, పకిడే వీరేశం, పోలవేణి మల్లేశం,జంగిటి ప్రకాష్, కర్ర కొమురయ్య, భామండ్ల అనిల్,పోలవేని శ్యామ్, భామండ్ల రమేష్, పకిడే శ్రీనివాస్, బోయిని రమేష్, తుమ్మ మల్లేశం, దోపాట నాగయ్య, భామండ్ల బాబు, తాళ్లపెల్లి రవి తదితరులు పాల్గొని బాధితుల కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు.

### ఝాన్సీ రాణి జయంతి వేడుకలు

- స్త్రీశక్తి దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పమేల సత్పతి

సూర్య, కరీంనగర్



కరీంనగర్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ శక్తి దివాస్– మిషన్ సహసి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి లవన్ జీ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ ఝాన్సీ రాణి లక్ష్మీబాయి భారతీయ యువతకు శాశ్వత స్ఫూర్తి ప్రతిమ అని, ఆమె పరాక్రమం నేటి మహిళలు ధైర్యంగా నిలబడేందుకు మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళలపై జరిగే హింసను ఎదుర్కోవడంలో సెల్ఫ్ డిఫెన్స్ తప్పనిసరి అని సూచించారు.కార్యక్రమంలో గిరిబాబు, స్టేట్ జాయింట్ సెక్రటరీ మల్యాల రాకేష్, విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ విష్ణు, కిరణ్మయి, ప్రణీత్, యోగేష్, నందు, విగ్నేష్, అశ్విని, అక్షయ, సాయి నిఖిల, కావ్య, పబ్బు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాత శ్రమ అర్ధరాత్రులూ ఆగదు

- రైతు కష్టమే రేపటి ఆహారం

సూర్య, శంకరపట్నం

సమాజానికి ఆహారం అందించే బాధ్యతను భుజాన వేసుకున్న రైతు... ప్రపంచం నిద్రలో ఉన్న సమయంలో కూడా కష్టానికి వెనుకాడడం లేదని స్థానికులు పేర్కొన్నారు. పంటల సాగు, నీటి పంపకాల పర్యవేక్షణ, పొలాల సంరక్షణ వంటి పనులతో రేయింబవళ్ల శ్రమిస్తున్న రైతుల జీవనశైలిపై గ్రామస్తులు స్పందించారు. వాతావరణ మార్పులు, అధిక ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్‌లో అనిశ్చిత ధరలు వంటి సవాళ్లు పెరిగినా, రైతులు పంట పనులను విరమించకుండా కొనసాగిస్తున్నారని తెలిపారు. రాబోయే సీజన్ కోసం ముందస్తు ఏర్పాట్లు, కూలీల కొరత, నీటి సమస్యలను ఎదుర్కొంటూ పంటను నిలబెట్టడానికి రైతు పోరాడుతున్నాడని పేర్కొన్నారు. భవిష్యత్ ఆహార భద్రత రైతుల శ్రమపైనే ఆధారపడి ఉందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమానికి మరింత బలమైన విధానాలు, ప్రోత్సాహకాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

సూర్య, కరీంనగర్



వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది అర్హత గల వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో 18 మందికి మొత్తం కలిపి 6 లక్షల 70 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటి వరకు 846 మందిని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఆదుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే మా కోరిక అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.లబ్ది దారులు జుట్టు లక్ష్మీనారాయణ,దారం స్రవంతి,దర్శపల్లి వాణి,పురుమల్ల శ్రీలత, ముజీబున్నీసా బేగం, యాసమీన్ ఫాదౌస్,గుర్రం సురేష్, యెన్నం మహిపాల్,సైద్ సుమర్,మహంకాళి ప్రసాద్,అహ్మద్ అలీ,భూలక్ష్మి,రాజేంద్ర ప్రసాద్, మాచర్ల శేఖర్,సుతారి మల్లేశం, సయ్యద్ మస్తాన్,గుంటి మల్లయ్య, కిష్టయ్యలకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

సూర్య, కరీంనగర్



కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎ. సహస్ర ఎస్జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా సమానంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. సహస్ర జాతీయస్థాయిలోనూ రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వ్యాయామ శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామిన సంస్కృతికి గొంగడి ప్రతీక

**- గ్రామీణ ప్రాంతంలో నేటికీ గొంగడికి మంచి ఆదరణ - పల్లెల్లో పేదోడి దుప్పటిగా గొంగడి ప్రసిద్ధి**

**- గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా గొంగడి**

**సూర్య, గంభీరావుపేట**

నాటినుండి నేటి వరకు గ్రామీణ ప్రాంతాలలో గొంగడికి మంచి ఆదరణ ఉంది. పల్లెటూర్లలో గొంగడి కి ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేది. ఎండకు వానకు చలికి మనకు రక్షణ కవచంలా ఉపయోగపడుతున్న నల్ల కంబళిపై సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం....



ఆనాది నుండి గొంగడి వాడకలో ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఇది ఎండాకాలం ఒక కప్పుకుంటే చల్లదనం, చలికాలం కప్పుకుంటే వెచ్చదనం, వానకు తడవకుండా ఉండడం, మూడు కాలాలపాటు రక్షణ కవచంల మనకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

**- గ్రామీణ పల్లెల్లో గొంగడికి ఎక్కువగా ఆదరణ**

ఒకప్పుడు గ్రామీణ పల్లెలో వేలాది కురుమ కుటుంబాలు గుంగల తయారీపై ఆధారపడి జీవించేవారు. గొంగళ్ళ కోసం నల్ల గోర్లను ఎక్కువగా పెంచి దాని నుండి నల్లని ఉన్నిని తీసి గొంగళ్లను తయారు చేసేవాళు . గొర్ల నుండి తీసిన ఉన్నిని ఇక్కడే వచ్చి కట్ చేసి క్వింటాళ్ల కొద్దీ కొనుక్కొని పోయేవాళ్ళు. గొర్ల నుండి తీసిన ఉన్నితో రకరకాల గుంగలను తయారు చేసి అమ్మేవాళ్లు.

**- నేడు కనుమరుగవుతున్న గొంగడి**

నాటి నుండి కొన్ని ఏళ్ల వరకు ప్రతి ఇంటిలో రెండు మూడు గొంగళ్లు ఉండేవి. కాలక్రమేన మెత్తటి చెద్దర్లు బ్లాంకెట్లు రావడంతో గొంగడి ప్రస్తుతం పల్లెల్లో కనుమరుగవుతోంది. ఇప్పటి పిల్లలకు మాత్రం గొంగడి అంటే ఏంటో తెలియకుండా పోతోంది. కానీ అప్పటి నుండి వృద్ధులు మాత్రం పల్లెల్లో గొంగడినిలో ఉన్న వెచ్చదనం దేంట్లో లేదంటున్నారు.

### గొంగడి మాకు ఆరోగ్య రక్షిని



మా తాత అయ్యల కాలం నుండి గొంగడి వాడే వాళ్లు. అప్పటి నుండి నేను కూడా గొంగడి కప్పుకుంటా. గొంగడి కప్పుకోవడం మా యాదవుల సంస్కృతి. గొంగడి నేను ప్రతిరోజు కప్పుకుంటా గొంగడి నాకు ఆరోగ్య ఆయుధం లా పనిచేస్తోంది. తల్లి ఒడిలో బిడ్డే ఉంటే ఎలా ఉంటుందో గొంగడి కప్పుకుంటే కూడా అలాగే ఉంటుంది.

**- మల్లయ్య యాదవ్, వృద్ధుడు, నర్మాల**



# మాకు ఫోన్లే ముఖ్యం..

**- అభివృద్ధి సమీక్షలో ఫోన్లలో అధికారుల లీనం!**

**- సీసీ కెమెరా ఫుటేజ్ లో రికార్డ్ దృశ్యాలు**

**- అధికారుల నిర్లక్ష్య ధోరణిపై విమర్శలు**

**సూర్య, వేములవాడ**





వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమన్వయ సమీక్ష సమావేశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి బయటపడింది.సమావేశం కీలక అంశాలపై సాగుతుండగా కొంతమంది అధికారులు మాత్రం పట్టించుకోనట్టుగా, తరచూ సెల్‌ఫోన్లలో నిమగ్నమై ఉండటం కెమెరాలకు రికార్డైంది. ప్రజల సమస్యలపై, అభివృద్ధి పనులపై చర్చించే ముఖ్యమైన వేదికలో అధికారుల తీరు విమర్శలకు కారణమైంది. అభివృద్ధి సమావేశాల్లో పూర్తిగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్న సమయంలో అధికారులు మొబైల్‌ల్లో గడపడం పట్ల అనాసక్తి స్పష్టమైంది. సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని చేపట్టిన ఈ సమావేశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి ఆందోళన కలిగిస్తోంది.

**మహాత్మ నగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ**

# ప్రతిష్ట మహొూత్సవాలు నేటి నుంచి..

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్‌లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహొూత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 21, 22, 23 వ తేదీల్లో దేవాలయ ప్రతిష్టా మహొూత్సవ వేడుకలు , పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహొూత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభా భిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతిష్టాపన మహొూత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు, అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం , ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహొూత్సవ వేడుకల్లో పాల్గొని , శ్రీఅయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.





# యువకుడి మృతి..

**- ప్రమాదవశాత్తూ డ్రైనేజీలోకి దూసుకెళ్లిన బైక్**

**- కుటుంబంలో విషాద ఛాయలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శ్రీ బద్దిపోచమ్మ ఆలయంలోకార్మికుడిగా పనిచేస్తున్న గోవింద్ అభినవ్ అనే యువకుడు బుధవారం అర్ధరాత్రి వేళ ఇంటికి వెళుతుండగా, ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తూ డ్రైనేజీ కాలువలో పడి మృతి చెందాడు. అభినవ్ మృతి విషయం తెలుసుకున్న స్థానికులు, బంధువులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అభినవ్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అభివృద్ధి పనుల పురోగతి ప్రధాన లక్ష్యం..

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి - యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష**




**సూర్య, వేములవాడ:**

అభివృద్ధి పనుల పురోగతి ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు, భవనాలు, పంచాయితీ రాజ్, గృహనిర్మాణ, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజకవర్గానికి 220/11, 133/11 ఒక్కొకటి 33/11 (11) సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని విప్ వెల్లడించారు. ఆయా సబ్ స్టేషన్ల పురోగతి పై ఆరా తీశారు. రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి 50 ఎకరాల భూమి గుర్తించాలని, తాత్కాలిక భవనం కేటాయించాలని సూచించారు. ఈ భవనాలను సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారని తెలిపారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన పనుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. 10 కోట్ల రూపాయలు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, సామాజిక భవనాలు, తదితర వాటికి ఈ నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు. 15 కోట్ల రూపాయలను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించి, పనుల జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది. మూలవాగు వంతెనకు 2015 లో శంకుస్థాపన చేసి,య పనులు ప్రారంభించకుండా ఉంచారని, ఈ మధ్య తిరిగి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు.వంతెన నిర్మాణం కోసం 6 కోట్ల 90 లక్షల రూపాయలు భూసేకరణ కోసం కేటాయించడం జరిగిందని దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, వంతెనలకు భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 10 చెరువుల పనులు మొదలు కాగా, 7 పూర్తి అయ్యాయని, మర్రిపెల్లి, లచ్చపేట, కలికోట సూరమ్మ ప్రాజెక్టుల పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ తెలిపారు. తక్కువ బడ్జెట్ తో ఎక్కువ ఎకరాల భూమి సాగులోకి తీసుకు వచ్చేందుకు రూ. 325 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, పనులు పూర్తి చేస్తే 45 వేల ఎకరాల భూములకు సాగులోకి వస్తాయని విప్ వెల్లడించారు. జిల్లాలో ఆయా ప్రాజెక్టులు పూర్తిట్ చేస్తే దాదాపు లక్ష 50 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని వివరించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, 1957 ఇండ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయడం జరిగిందని, 1482 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని, 12 ఇండ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయిందని గృహ నిర్మాణ శాఖ అధికారులు వివరించారు. వేములవాడ రాజన్న ఆలయం ద్వారా ప్రతి ఏడాది రూ. 186 కోట్ల ఆదాయం వస్తుందని, అదే స్థాయిలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇదేరోజు నవంబర్ 20 వ తేదీ 2024న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 150 కోట్ల ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భీమేశ్వర ఆలయంలో రూ.3.50 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. రాజన్న ఆలయ వద్ద భక్తులకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కీలక ఖనిజ రంగంలో తెలంగాణ చొరవకు నీతి ఆయోగ్ గుర్తింపు

**- సింగరేణి సంస్థకు నీతి ఆయోగ్ జాతీయ కమిటీలో చోటు**

**- 2,300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం పై హర్షం**

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ 08 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ కార్యాచరణ ప్రారంభించి మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా ముందున్న నేపథ్యంలో దేశ వ్యాప్త గుర్తింపును పొందుతుందని, ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కీలక ఖనిజ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి ప్రముఖ స్థానం కల్పించడం దీనికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు.ఈ నెల 19వ తేదీన నీతి ఆయోగ్ ప్రకటించిన జాతీయ స్థాయి కీలక ఖనిజాల గుర్తింపు, అన్వేషణ కమిటీలో సింగరేణి సంస్థ కు ప్రాధాన్యతనిస్తూ ఆ సంస్థ సీఎండీని సభ్యుడిగా పేర్కొంటూ ఆఫీస్ మెమొరాండం విడుదల చేసిన నేపథ్యంలో భట్టి విక్రమార్క మల్లు గురువారం ఈ ప్రకటన చేశారు. దేశ అవసరాలకు కీలకమైన కీలక ఖనిజాల అన్వేషణను తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహిస్తూ ముందుకెళ్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే ఆస్ట్రేలియా, రష్యా, ఘనా వంటి దేశాలతో వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చలు జరుపుతున్నామని, కీలక ఖనిజ రంగంలో గల అవకాశాలను అధ్యయనం చేయడానికి ఇప్పటికే ఏజెన్సీలను నియమించుకున్నామని తెలిపారు. ఇటీవల కేంద్రం నిర్వహించిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందన్నారు.సింగరేణి ప్రాంతంలోని గుట్టల్లో, ఓపెన్ కాస్ట్ గనుల మట్టిలో, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ మరియు బాటమ్ యాష్ లో ఉన్న కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తించడానికి, వాటిని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలపై కలిసి పని చేసేందుకు జాతీయస్థాయి సంస్థలైన ఎన్ ఎఫ్ టి డి సి, ఐఎంఎంటీ, జె ఎన్ ఏ ఆర్ డి డి సి వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. అదే కాకుండా తెలంగాణ ప్రభుత్వ దిశా నిర్దేశంలో సింగరేణి కీలక ఖనిజ రంగంలో అవలంబిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా కేంద్ర గనుల శాఖకు రాసిన లేఖలోనూ కీలక ఖనిజాల విషయంలో సింగరేణి మోడల్ను స్వీకరించాలని ప్రస్తావించడం మన రాష్ట్ర విధానాలకు జాతీయ స్థాయిలో దక్కుతున్న గుర్తింపుగా భావించవచ్చన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీ రంగంలోనూ సింగరేణి విస్తరణ కోసం ఎన్టీపీసీ అనుబంధ సంస్థ అయిన ఎన్టీఇఎల్ సంస్థతో కలిసి పని చేయడానికి కూడా ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు.



**- 2300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం హర్షణీయం:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ తో కలిసి సింగరేణి సంస్థ 2300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పాదనకు కుదుర్చుకున్న ఒప్పందానికి బుధవారం ఆ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఉభయ రాష్ట్రాలకు మేలు చేసే విధంగా మరియు దేశ విద్యుత్ అవసరాలకు తగిన విధంగా సహకరించేందుకు ఈ మెగా ప్రాజెక్టును సంయుక్తంగా చేపట్టామన్నారు. రాజస్థాన్ రాష్ట్ర క్యాబినెట్ అనుమతి లభించింది కాబట్టి రాజస్థాన్ లోని సోలార్ వ్యాలీలో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు కావాల్సిన స్థలం త్వరగా సమకూరుతుందన్నారు. ఒప్పందంలో భాగంగా మరో ఎనిమిది వందల మెగావాట్ల ప్లాంట్ ను ప్రస్తుత మంచిర్యాల సమీపంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనుందని పేర్కొన్నారు. క్యాబినెట్ సమావేశంలో సింగరేణి - రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ ఒప్పందానికి అనుమతి ఇచ్చిన రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి తన అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో సింగరేణిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ ను ఆదేశించారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి**

**సూర్య, ఇల్లంతకుంట.**



సిరిసిల్ల డిపో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందుతుడైన సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ అనే వ్యక్తి ని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు. పిట్ల శ్రీకాంత్ అనే వ్యక్తి కార్(%టూ 07 ఎజీ% 6969)లో బుధవారం మధ్యాహ్నం సమయంలో ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని కారును కొంత దూరం ముందుకు వెళ్లి, వెనకకు తిప్పుకొని వచ్చి ఆర్టీసీ బస్సుకు అడ్డుగా కారు ను నిలిపి బస్సు డ్రైవర్ బాలరాజును దుర్భాషలాడి బస్సు డ్రైవింగ్ క్యాబిన్లోకి వెళ్లి డ్రైవర్ అయిన కల్లూరి బాలరాజును కొట్టి, బస్ అద్దాన్ని పగలగొట్టడానికి రాయితో విసరగా అద్దం పగిలి రోడ్డుకు పక్కన కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సండి వజ్రవ్వ మోకాలిపై గాయమైంది.ఘటనను ప్రశ్నించిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగాడు. మొత్తం ఘటనను బస్సు కండక్టర్ తన మొబైల్ ఫోన్‌లో వీడియోగా రికార్డు చేయగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడు నిస్పటి నుండి పరారీలో ఉండగా,దాడికి గురైన డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసి జిల్లా ఎస్పీఆదేశాల మేరకు ఇల్లంతకుంట ఎస్.ఐ అశోక్ ఆధ్వర్యంలో మూడు టీమ్ లు ఏర్పాడి సాంకేతికత ఆధారంగా గురువారం రహీంఖాన్ పేట లో నిందితున్ని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ కస్టడీ గురించి రిమాండ్ కు తరలించినట్లు సి.ఐ మొగిలి తెలిపారు.ఎస్సై సిరిసిల్ల అశోక్, పోలీస్ కానిస్టేబుళ్లు అనిల్, శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చుకోవాలని

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచంలో పుస్తకాన్ని మించిన మహత్తరమైన వస్తువు ఏది లేదని,ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకో వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ పిలుపు నిచ్చారు.జిల్లా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుక కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారం రోజులపాటు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారందరికీ బహుమతులను,ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చుకోవాలని,తద్వారా జ్ఞానం పెరుగుతుందన్నారు.ఈ ప్రపంచంలో పుస్తకానికి మించిన మహత్తరమైన వస్తువు ఏది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,పిసిసి కార్యవర్గ సభ్యుడు సంగీతం శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,బొప్ప దేవయ్య,ఆడెపు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,కల్లూరి చందన,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ప్రైవేట్ డ్రైవర్ వేగోళపు శ్రీనివాస్ కుటుంబానికి ఓసీపీ-1 ప్రాజెక్ట్ సీ-రిలే ఉద్యోగులు రూ.34,700/-, సర్వే డిపార్మెంట్ ఉద్యోగులు రూ. 10,700 జమ చేసి మొత్తం రూ. 45,400 లను గని మేనేజర్ రావుల పాపయ్య అందచేశారు. ఈ కార్యక్రమంలో సీ-రిలే షిఫ్ట్ ఇంచార్జ్ వినాయక్, సర్వే అధికారి ఫణీంద్ర, సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, కార్మిక యూనియన్ నాయకులు గద్దం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సంఘం నూతన కమిటీకి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో సింగరేణి కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కోల శ్రీనివాస్ గౌడ్ ను, జనరల్ సెక్రటరీ శనిగరపు శ్రీనివాస్ లను ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం ఏరియా-3 లో మా యూనియన్ కార్మికుల కోసం ఎలాగైతే పోరాటం చేస్తున్నామో మీ ఆఫీసర్ అసోసియేషన్ కు కూడా మా వంతుగా పూర్తి సహాయ సహకారం అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు గద్దం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మద్దె రాజకుమార్, బ్రాంచ్ నాయకులు సందేల కుమారస్వామి, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బుద్దె సదానందం , ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, ఓసీపీ-2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ దు%శీ%దే రాజేందర్, ఏఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సర్వాన్ నాయక్, సీనియర్ ఐఎన్ టియుసి నాయకులు కొమురయ్య , మైన్ కమిటీ మెంబర్ బి.సురేష్ కుమార్, సేఫ్టీ కమిటీ సభ్యులు చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎంలు ఎన్.డినిల్ కుమార్ ను శ్రీరాంపూర్ పాలిటెక్నిక్ కళాశాలకు, బొల్లం శ్రీనివాసులను సత్తుపల్లి కి, సిఆర్ బి ప్రసాద్ రావు ను ఎల్లందు కు, ఎండి.జాకీర్ హుస్సేన్ ను ఎల్లందు కు, ఇతర అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.



## సిరిసిల్లలో బీజేపీ నాయకుల సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

గత ప్రభుత్వ హయాంలో పదో తరగతి పరీక్ష పత్ర లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పై పెట్టిన కేసును హైకోర్టు కొట్టివేయడానికి హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు హైకోర్టు కొట్టి వేయడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేలిచి సంబరాలు నిర్వహించారు. పూర్తి నిరాధారమైన కేసుగా హైకోర్టు తోసుపుచ్చింది. ఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే..అర్ధరాత్రి బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ అరెస్టు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది.ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు.నేటి హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంప పెట్టు అని అన్నారు.ప్రజల కోసం ఉద్యమిస్తున్న నాయకున్ని గత ప్రభుత్వం కక్షపూరితంగా అనేక కేసులు బనాయించిందని ఆరోపించారు.సంబరాలు నిర్వహించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,పట్టణ అధ్యక్షుడు దుమల శ్రీకాంత్,కోడం రాంప్రసాద్, రాగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రజాసేవలో ముందుండాలి

**- ఎస్ఐ కొట్టే ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



యువత ప్రజాసేవలో ముందుండాలని కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ అన్నారు. కమాన్పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెబెల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల బృందం మండల ఎస్సై కొట్టే ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కొట్టే ప్రసాద్ కి శాలువా కప్పి సత్కారం అందజేయడం తో పాటు, గ్రామ స్థాయిలో యూత్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, యువత సమస్యలు, ప్రజా భద్రత అంశాలు, మరియు భవిష్యత్తులో మండలం లో అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు:చిగురు రవీందర్, గద్దం రాజమహేందర్, లింగాల రాజేందర్, గుమ్మడి రాజ్ కుమార్, బంగారి మహేష్, కలవేన రమేష్, నాగపురి అజయ్, బూస నరేష్, వడ్లకొండ అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ పథక లక్ష్యసాధనకు కృషి చేయాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆత్మ నిర్భర్ పథక లక్ష్యసాధనకు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్ అన్నారు. ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ పథకం అమలు పై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశము స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో గురువారం నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర పథకం అమలు, లక్ష్య సాధనకై మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకు మేనేజర్లు సెన్సెస్ టౌన్స్ సంబంధించిన కోరుట్ల, మెట్పల్లి, జగిత్యాల్ అర్బన్ ఎంపీడీవోలు కృషి చేయాలని తద్వారా పట్టణాలలోని వీధి వ్యాపారులు వారి యొక్క వ్యాపార అభివృద్ధికై బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు తగు చర్యలు



గైకొనాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వీధి వ్యాపారులకు వారి యొక్క వ్యాపారాలకు అనుగుణంగా వెండింగ్ జోన్స్ పునర్ధించాలని అందులకు పోలీస్, టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో వెండింగ్ జోన్లను పునరుద్దించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం క్రింద అర్హులైన వీధి వ్యాపారులకు త్వరితగతిన లోన్లు ఇవ్వడానికి జిల్లాలోని బ్రాంచి మేనేజర్లకు తగు సూచనలు చేయాల్సిందిగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్ సూచనలు జారీ చేశారు. నిర్ణీత సమయానికి టార్గెట్స్ పూర్తిచేయాలని మెప్మా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్లు రవీందర్,మోహన్, శ్రీనివాసరావు, మనోహర్, కోరుట్ల మెట్పల్లి జగిత్యాల అర్బన్ ఎంపీడీవోలు రామకృష్ణ,సురేష్, విజయలక్ష్మి, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ శశిధర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ప్రతినిధి ధీరజ్ మెప్మా డి ఎం సి సునీత టీఎంసీలు రజిత, శ్రీరామ్, శివకుమార్, సి ఓ లు రాధ,శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

## - జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జాతీయ మాల మహానాడు సిరిసిల్ల ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్ లు హలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించారు. దోసల చంద్రం మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కుల సాధన కోసం దళితుల ఐక్యత సభను విజయవంతం చేద్దామన్నారు.నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్ ఎగదండి స్వామి ఏడ బోయిన రాజు పిట్ల రఘు బండ రమేష్ గడ్డి సురేష్ మండల అధ్యక్షులు గన్నె నాగరాజు, లక్కం బాబు మండల నాయకులు దోసల రామ చంద్రం దోసల శంకర్ టేకుమల్ల ప్రవీణ్ దోసల కార్తీక్ బండ మహేందర్ ఎగదండి రామస్వామి ఎగదండి అర్జున్ లక్కం నాంపల్లి పాల్గొన్నారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కాంగ్రెస్ చేయాలి

### - బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ - బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట


**సూర్య, సెంటినరీ కాలనీ**



కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కాంగ్రెస్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ నిన్న కేబినెట్ మీటింగ్ లో జరిగిన సందర్భాన్ని గుర్తు చేస్తూ ఏదైతే ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని, తీరా ఇప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలకు పార్టీ పరంగా ఇస్తామనడంలోనే మీ ద్వంద నీతి అర్థమవుతుందన్నారు. బీసీలు అంటే మీకు చిన్న చూపు చులకన భావం పోవాలని, జూబ్లీహిల్స్ లో బీసీ అభ్యర్థికి అవకాశం ఇచ్చారన్న ఒకే ఒక్క నినాదంతో అభ్యర్థిని గెలిపించుకోకపోతే బీసీలకు అన్యాయం జరుగుతుందని ఒకే కారణం చేత కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించడం జరిగిందన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి బీసీ సామాజిక వర్గం అంత చైతన్యవంతమై ఏకమై మీకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

## కోలనూరు పీఏసీసీఎస్ పాలకవర్గానికి పదవీకాలం పొడిగింపు

**సూర్య కోనరావుపేట**



తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు డిసిఓ ప్రొసీడింగ్ నెం. RC.34/2025-C ప్రకారం కొలనూరు పీఏసీసీఎస్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ శ్రీ కాశవేణి మహేష్ మరియు పాలకవర్గ సభ్యులందరి పదవీకాలాన్ని పొడిగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకారం నుండి చైర్మన్, వైస్‌చైర్మన్ సహా పాలకవర్గ సభ్యులు తమ పొడిగించిన బాధ్యతలను గురువారం స్వీకరించారు.

## ఘనంగా ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన జంగేటి రాజశేఖర్ ను అధికారులు, టిబిజికెఎస్ యూనియన్ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి బొకే అందించారు. ఉద్యోగులు క్రమశిక్షణతో సమయపాలన పాటించి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించినప్పుడే కంపెనీ ఆశించిన స్థాయిలో ఉత్పత్తి ఉత్పాదకత సాధ్యమవుతుందని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఫిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, చిప్ప సురేష్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, అసిస్టెంట్ పెట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్, రిలే ఏ షిఫ్ట్ ఇంచార్జ్ బర్ల సుధాకర్ సెంట్రల్ బ్రాంచ్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్ ,పాశం శ్రీనివాస్ రెడ్డి ,ఊరడి రమేష్, షరీఫ్, బొడ్డు వినయ్ ,గండి శ్రీనివాస్ ,దాసరి మల్లేష్, పొన్నం సదయ్య, బీరం సంజీవ్ కుమార్, పిడుగు సురేష్, గాండ్ల సతీష్ కుమార్, మంద రవీందర్ , కుమ్మరి కుంట వెంకటేశం, శ్యామ్, శ్రీనివాస్, రవీందర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.






## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

### - టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాద్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీఈడీ,టిటిసి చేసిన తర్వాత డీఎస్సీలో పాసై సంవత్సరాలు గడిచిన తర్వాత టెట్ రాయమనడం సరైన విధానం కాదని,సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాద్ రెడ్డి అన్నారు.విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా టిపిటిఎఫ్ తంగళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం సేకరించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యలను పక్కతోవ పట్టించడానికె ప్రభుత్వాలు టెట్ తీసుకొస్తున్నాయని ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదని అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల న్నిటిని ఒకే గొడుగు కిందికి చేర్చి కామన్ స్కూల్ విధానం,శాస్త్రీయ విద్యా విధానం కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని దుమాల రమానాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఐదు డిఏలను,పిఆర్ సిని వెంటనే అమలు చేయాలని, పాఠశాలలను పర్యవేక్షణ చేయడానికి ఉపాధ్యాయ బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారి పోయే ప్రమాదం ఉందని వెంటనే రద్దు చేయాలని కోరారు.కేజీబీవీ పాఠశాలలకు కేర్ టేకర్ ను, సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర్ మంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ బి. రాజేందర్,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బండి ఉపేందర్,ప్రధాన కార్యదర్శి దామెరశెట్టి మధుసూదన్,శ్రీనివాస్ రాజు,బొల్లి పర్శరాములు, పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తున్నాయి

**సూర్య కొడిమ్యాల**



పత్తి రైతులకు వచ్చిన కష్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కారణమే బిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నాం.రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల మీద రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.నాడు కేసీఆర్ ఉన్నపుడు ఏ విధంగా రైతులు పండించిన పంటలు కొన్నారో, అదే విధంగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రైతు బాగుపడాలి గుండెల నిండా ప్రేమ ఉన్న వ్యక్తి నాయకుడు అయితేనే రైతుల జీవితాలు బాగుపడతాయి ఇలాంటి వాళ్లు గెలిస్తే ఎలాంటి లాభం ఉండదని అన్నారు.బోనస్ దేవుడెరుగు అసలు రైతన్న పండించిన పంట కొనేటోడే దిక్కులేడని, రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం అని ఈ సందర్బంగా వాపోయారు.మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తాం అని అన్నారు

## ప్రమాద సమయాల్లో రెస్క్యూ టీం సభ్యుల కృషి అభినందనీయం

### - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బదావత్ వెంకన్న జాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ప్రమాద సమయాల్లో రెస్క్యూ టీం సభ్యుల కృషి అభినందనీయమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) %ు% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్నజాదవ్ అన్నారు. సింగరేణి మైన్ రెస్క్యూ టీం సభ్యులు గురువారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) %ు% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు, రెస్క్యూ విభాగం నిర్వహిస్తున్న సేవలు, కార్యాచరణ విధానాలు, శిక్షణ ప్రమాణాలు వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రమాద సమయాల్లో రెస్క్యూ టీం సభ్యుల కృషి, అంకితభావాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బదావత్ వెంకన్న జాదవ్ ప్రశంసించారు.



# ఇందిరమ్మ ఇండ్ల పర్మిషన్‌తో ఇసుక దోపిడి

## - పేదవాడికి అందకుండా ఆకాశాన్నంటిన ఇసుక ధరలు

## - మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సొల్లా క్రాంతి

**సూర్య, ముస్తాబాద్**

పేదల సొంతింటి కలలను సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథ కాన్ని ప్రారంభించింది.దీనిలో భాగంగా లబ్ధిదారు లకు విడతల వారీగా నగదును విడుదల చేస్తా రు. దీనితో పాటు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మొరం,ఇసుకను ప్రభుత్వమే ఉచితంగా అందజే స్తోంది.అయితే ముస్తాబాద్‌లో దీనిని అవకాశంగా మార్చుకుని సొమ్ము చేసుకోవడానికి కొందరు అక్రమార్కులు ముందుంటున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరిట అధిక దోపిడీ చేస్తూ పేదవాడికి 6,000 రూపాయలకు ఇసుక అమ్ముకుంటున్నారు.ఒక్కో ట్రిప్పుకు అడ్డగోలుగా అందిన కాడికి దోచుకుంటే ఇళ్లు ఎలా కట్టుకుంటారని భారతీయ జనతా పార్టీ మండల అధ్య క్షుడు సొల్లా క్రాంతి ఆగ్రహం వ్యక్తం చేసాడు. ఇసుక దోపిడీ ఆపి, అసలైన ఇందిరమ్మ లబ్ధిదారులకు సరసమైన ధరలకు ఇసుకను అందించాలని లేకుంటే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు.



**- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పరిమిషన్తో, కమర్షియల్ కు ఇసుక రవాణా**

ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులు తీసుకొచ్చిన ట్రాక్టర్లకు రోజుకు 3 టిప్పుల ఇసుకకు పర్మి షన్ ఇస్తున్నారు.ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు సమయా న్ని కేటాయిస్తూ పర్మిషన్ ఇస్తున్నారు.కానీ ట్రాక్టర్ల యజమానులు మాత్రం ఇచ్చిన కూపన్‌ను దగ్గర పెట్టుకొని నాలుగు,ఐదు ట్రిప్పుల ఇసుకను కమ ర్షియల్ ఇండ్లకు పోస్తు నిబంధనలను తుంగలో తొక్కి అసలైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకను పోయకుండా అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నా రు అని అన్నారు.

# ఘనంగా ముగిసిన కరీంనగర్‌లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నవం బర్ 14 నుండి 20 వరకు నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సత్తు మల్లేశం, ప్రత్యేక అతిథులుగా టీఎన్జీవోస్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంగెం లక్ష్మణ్ రావు, కిరణ్ కుమార్, హర్మీందర్ సింగ్, అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా "దాశరథి సాహితీ పురస్కారం–2025" గ్రహీత అన్నవరం దేవేందర్, చెస్ కోచ్ కె. అనూప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తు మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని, కరీంనగర్ కేంద్ర గ్రంథాలయంలో 24 గంటల రీడింగ్ హాల్ అందుబాటులో ఉందని తెలిపారు. పోటీ




పరీక్షల పుస్తకాలు ఎప్పటికప్పుడు నవీకరించి ఉంచుతున్నామని, గ్రంథాలయం వినియోగించి ఇప్పటికే 174 మంది పాఠకులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారని వెల్లడించారు. దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం ద్వారా 174 మంది ఉద్యోగాలు పొందడం గర్వకారణ మని, పాఠకుల కోసం అవసరమైన సహాయం అందజేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో చైర్మన్ సత్తు మల్లేశం తన స్వంత ఖర్చుతో తయారు చేసిన గ్రంథాలయ పోస్టర్లను అందజే శారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థినులు ఎం. సాన్విత, బి. మని సాయిషా అందించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎ. సరిత, డిప్యూటీ గ్రంథపాలకుడు వి.అర్జున్, సహాయ గ్రంథపాలకురాలు జి. సరి త, సిబ్బంది మల్లయ్య, నాగభూషణం, కనకలక్ష్మి, మహేష్, కిషన్, మహేందర్ రెడ్డి, సుధీర్, సుమన్, పవన్, శశి, రవి, లక్ష్మి తదితరులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పేపర్ లీక్ కేసులో బండి సంజయ్ నిర్దోషిగా తేల్చిన కోర్టు

## - బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య, కరీంనగర్**

పదవ తరగతి పేపర్ లీక్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిర్దోషిగా హైకోర్టు తేల్చిన నేప థ్యంలో గురువారం రాత్రి కరీంనగర్ బిజెపి శ్రేణులు స్థానిక తెలంగాణ చౌక్లో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న బిజెపి నేతలు మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులతో బండి సంజయ్ కుమార్‌ను అనేక ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేసిందన్నారు. కెసిఆర్ నియం తృత్వ వ్యతిరేక విధానాలను బండి సంజయ్ కుమార్ ప్రజా క్షేత్రంలో ఎండగడితే జీర్ణించు కోలేని స్థితిలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక తప్పుడు కేసులు పెట్టిందని తెలిపారు. అందులో



పదోతరగతి పేపర్ లీక్ కేసు కూడా ఒకటని, 2023 పదవ తరగతి పేపర్ లీక్ చేసినట్లు బండి సంజయ్ కుమార్‌ను నాడు కెసిఆర్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి జైలుకు తరలించి శునకానందం పొందిందన్నారు. నాడు అక్రమంగా బండి సంజయ్ మీద పెట్టిన కేసును కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు నేడు తీర్పు ఇవ్వ డం హర్షనీయమన్నారు.ప్రజల తరపున పోరాటం చేసినందుకు కక్షపూరితంగా బండి సంజయ్ పై కేసు పెట్టిన నాటి టిఆర్ఎస్ సర్కారుకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చిందన్నారు. ప్రజల కోసం పోరాటం చేసే బండి సంజయ్ లాంటి నాయకులను అణిచివేయాలని ప్రయత్నిం చిన బిఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్పా రని, ఆ పార్టీ పని అయిపోయిందని, ఆ పార్టీని ఎవరు విశ్వసించడం లేదన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, ఎండి ముజీబ్, రాపర్తి ప్రసాద్, కోలగని శ్రీని వాస్, వంగల పవన్, బండ రమణా రెడ్డి, లెక్కల వేణుగోపాల్, కరీంనగర్ జోన్ అధ్యక్షులు బండా రు గాయత్రి, అవదుర్తి శ్రీనివాస్, తణుకు సాయి, పార్వజ్, జాడి బాల్ రెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, సురేష్, సంపత్, రాజు, వరాల జ్యోతి, మాసం గణేష్,మాడిశెట్టి సంతోష్, సమీ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిని సన్మానించిన యూత్ నాయకులు

**సూర్య,రాయికల్**



జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఇందిరా భవన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి జుబేర్ అహమ్మద్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి విస్సాన్త రెడ్డి హాజరు అయ్యా రు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ధీరం రాజేష్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్ అనుభవిస్తున్న సమస్యల గురించి వారికి వివరిం చడం జరిగింది,గ్రామ స్థాయి,మండల్ స్థాయి,అసెంబ్లీ స్థాయి కమిటీలు వేయడం జరుగుతుంది అని కొనియాడారు.రాష్ట్ర రాజకీయాల్లో అయిన దేశ రాజకీయాల్లో అయిన యూత్ కాంగ్రెస్ వెన్నుముకగా పనిచేస్తుంది.అని అన్నారు తదుపరి రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శాలువతో అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధీరం రాజేష్,రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి జలంధర్, ఉపాధ్యక్షులు,జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్,రాయికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాపురపు రాజీవ్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్,కాశి రెడ్డి నాగ రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ

**సూర్య గన్నేరువరం**



దూరాన్ని చెరిపేస్తూ బంగారు భవి తను చేరవేస్తూ మన మోది కానుక బడి కోసమే సైకిల్...బండి.. కార్య క్రమంలో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజ య్ కుమార్ సైకిళ్ల పంపిణీ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ పేర్కొ న్నారు. గన్నేరువరం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంఈవో కె.రామ య్య,ఎంపీవో శ్రీనివాస్ హెచ్ఎం కొత్తపల్లి శారద పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, రాష్ట్ర నాయకు లు సొల్లు అజయ్ వర్మ, సీనియర్ నాయకులు ఎల్ఐటి చంద్రారెడ్డి సీని యర్, గుండ్రెడ్డి మల్లారెడ్డి, విలాసారం రామచంద్రం, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, నాయకులు పుల్ల నాయకులు పుల్లెల రాము, బద్దం అనంతరెడ్డి, పుల్ల పుల్లెల జగన్ మోహన్, అటికేం రామచంద్రం, బూమాడీ సురేందర్ రెడ్డి, కొలుపుల వేణు, నరసింహారెడ్డి, కాంతాల రాజిరెడ్డి,దాడి గొప్పు వినయ్, జాలి శ్రీనివాస్ రెడ్డి, కాంతాల మధుకర్ రెడ్డి, విలాసారం రాయమల్లు, రంగనవేని కుమార్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు రాజకుమార్, గూడూరి జగన్, సత్యనారాయణ, బొమ్మ కంటి శీను గూడూ రి లక్ష్మీరాజం,కొలుపుల అనిల్ గ్రామస్తులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గోనె కాపు రెడ్డి సంఘం అధ్యక్షునికి ఆత్మీయ సన్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ గోనె కాపు సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కుంభాల శ్రీనివాస్ రెడ్డిని పీఆర్టీయు టీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.పూల దండ వేసి సాల్వలతో సన్మానిం చి,భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి,సోషల్ పోరం అధ్యక్షులు త్రిలోచనరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, పొన్నం రమేష్, గాజంగి రాజేశం, దాసరి రామస్వామీ, లక్కడి రాజారెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, దొంతి సతీష్,బాపు రావు,ఊసకోలా రాము మహేష్, సురేందర్లు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఇన్సూరెన్స్ డబ్బుల కోసం షాపుకు నిప్పు పెట్టిన యజమాని

## - కుట్రను ఛేదించి ముగ్గురిని అరెస్టు చేసిన త్రీ టౌన్ పోలీసులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కోర్టు చౌరస్తాలో గల మహా లక్ష్మి ఫ్యాషన్ మాల్‌లో ఈ నెల 17వ తేదీ ఉదయం చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం (Cr.No. 440/2025) వెనుక షాపు యజమాని పన్నిన కుట్రను త్రీ టౌన్ పోలీసులు ఛేదిం చారు. ఇది సహజ ప్రమాదం కాదని, ఇన్సూరెన్స్ డబ్బులు పొందాలనే ఉద్దేశంతో యజమానే సూత్రప్రాయం చేసు కున్నట్లు విచారణలో స్పష్టమైంది అని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలి పారు.వ్యాపారంలో నష్టాలు, అప్పులు అధికమవడంతో షాపు యజమాని సంగం రాజేశ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ పొందేందుకు ప్రమాదం జరిగినట్లు నాటకం సృష్టించాడు. ముందుగా షాపులోని విలువైన బట్టలను తన కార్మికులు రాకేశ్, మధు సహకారంతో రహస్యంగా తరలించి, అనంతరం షాపులో పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఘటన అనంతరం ఏమీ తెలియ నట్లు రాజేశ్ డయల్ 100కు కాల్ చేసి సహజ ప్రమాదంగా చూపేందుకు ప్రయత్నించాడు.పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరా ఫుటేజ్, మొబైల్ లొకేషన్ తదితర సాంకేతిక ఆధారాల ఆధారంగా నింది తులను గుర్తించి అరెస్టు చేశారు. నేరానికి ఉపయోగించిన పెట్రోల్ బాటిల్, మొబైల్ ఫోన్, తరలించిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు.

# కోలనూరు పీఏసీఎస్ పాలకవర్గానికి పదవీకాలం పొడిగింపు

**సూర్య ఓదెల/కోనరావుపేట**


తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు డిసిఓ ప్రొసీడింగ్ నెం. RC.34/ 2025-C ప్రకారం కొలనూరు పీఏసీఎస్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ శ్రీ కాశవేణి మహేష్ మరియు పాలకవర్గ సభ్యులందరి పదవీకాలాన్ని పొడిగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకా రం నుండి చైర్మన్, వైస్‌చైర్మన్ సహా పాలకవర్గ సభ్యులు తమ పొడిగించిన బాధ్యతలను గురువారం స్వీకరించారు.

# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి





పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాల నుకుంటే, ప్రతి ఫేజ్‌లో ఏ మండ లాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు.పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుం దని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఏసిపిలు రమేష్, కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కీలక ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి చైర్మన్

## - నీతి ఆయోగ్ నియమించిన పలు ఖనిజ పరిశ్రమల్లో సింగరేణికి అగ్రస్థానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించడం, అన్వేషణ జరపడం ఉత్పత్తి చేయడం కోసం ఒక జాతీయ స్థాయి కమిటీని నీతి ఆయోగ్ ఈ నెల19వ తేదీన నియమించింది. ఈ కమిటీకి చైర్మన్ గా ఐబిటీ-ఐఎస్ఎం సంస్థ అడ్వైజర్ (మినరల్స్) డాక్టర్ డీకే సింగ్ ను, కమిటీ సభ్యులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ (ఐ.ఎం.ఎం.టి) డైరెక్టర్, సింగరేణి సంస్థ చైర్మన్ తో పాటు నైవేలీ లిగ్నైట్ కంపెనీ, కోల్ ఇండియా, గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల చైర్మన్లు ఇంకా పలు పరిశ్రమల విభాగాల నుండి మరో ఆరుగురిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఉద్దేశాన్ని నీతి ఆయోగ్ వివరిస్తూ 21వ దశాబ్దంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ లోనూ, గనుల్లోనూ, థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, బొగ్గు సీముల్లో ఉన్న కనీసం 10 రకాల కీలక ఖనిజాలను గుర్తించడానికి, దేశంలో కనీసం 20 ప్రదేశాల్లో ఉన్న కీలక ఖనిజాల ఉనికిని తెలుసుకొని సత్వరమే అక్కడి శాంపిల్స్‌ని పరిశీలించడం, అన్వేషణ జరిపించడం, ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించడం వంటివి ఈ కమిటీ వారు అధ్యయనం చేయాల్సి ఉంటుందని, అధ్యయన నివేదికను ఏడాదిలోగా సమర్పించాలని కూడా పేర్కొంది. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించింది. కీలక ఖనిజాల లభ్యత, విస్తరణ ఎంత ఉంది అనేది గుర్తించి, అనంతరం శాంపిల్ అనాలిసిస్ జరిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కీలక ఖనిజాల ఉనికి నిర్ధారించ బడినట్లైతే, పరిశ్రమల వారు సొంతగా కానీ లేదా



ఉమ్మడి భాగస్వామ్యంతో, ఇతరులతో కలిసి గాని ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై లోతుగా అధ్యయనం చేసి సంపూర్ణ నివేదికను 12 నెలల లోగా సమర్పించమని నీతి ఆయోగ్ కోరింది. సింగరేణి సంస్థ ఇప్పటికే కీలక ఖనిజాల (క్రిటికల్ మినరల్స్) రంగంలో దూకుడుగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో, సింగరేణి చైర్మన్ను జాతీయ కీలక ఖనిజాల కమిటీలో సభ్యునిగా నియమించారు. కీలక ఖనిజాల అన్వేషణ, అధ్యయనం, భవిష్యత్ అవసరాల అంచనా, వ్యూహాత్మక ప్రణాళికల విషయంలో సింగరేణి సంస్థ చురుకుదనం, ముందడుగు చూపినందువల్లే ఈ ప్రాధాన్యత లభించినట్లు భావిస్తున్నారు. దేశ కీలక ఖనిజ ప్రణాళికలను వేగవంతం చేయడంలో, స్వదేశీ వనరుల అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో సింగరేణి పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నియామకం సంస్థ ప్రతిష్టను మరింత పెంచనుంది.

## కళాశాలల్లో ముఖ సంబంధ బయోమెట్రిక్ తప్పనిసరి

**- ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్**

**సూర్య కరీంనగర్**



విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని డిగ్రీ, పీజీ ప్రభుత్వ, ప్రైవేటు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్,సెక్రటరీస్, కరస్పాండెంట్లతో, ఇన్ఛార్జిలతో జరిగిన సమావేశంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ నిబంధనల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలకు మేరకు అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విద్యార్థులకు తప్పనిసరి చేయాలని దాని అమలు కొరకు సంబంధిత అధికారులు ప్రయత్నాలు చేయాలని, విశ్వవిద్యాలయ ఆవరణలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు, బోధ నేతల సిబ్బందికి కూడా ముఖ సంబంధ బయోమెట్రిక్ అమలు చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ముఖసంబంధ బయోమెట్రిక్ వలన క్రమశిక్షణ అలవడి కళాశాలకు క్రమం తప్పకుండా వస్తారని తరగతులు వల్ల జ్ఞాన సముపార్జన జరిగి తద్వారా మంచి ఉపాధి అవకాశాలు కూడా సంపాదిస్తారని అన్ని కళాశాలల్లో తప్పనిసరిగా బయోమెట్రిక్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ ఓఎస్డి టు విసి డాక్టర్ బి హరి కాంత్, విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ పాల్గొన్నారు.

## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాలతో చెలగాటం ఆడుతోందని, ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న జీవన భృతి వెంటనే చెల్లించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు బొల్లి రామ్మోహన్ అన్నారు.ఆటో కార్మికుల సంక్షేమం కోసం సిరిసిల్ల ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం చేయడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ ఆటో యూనియన్ నాయకులు స్థానిక నేతన్న చౌరస్తా వద్ద కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్ మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులను రోడ్డున పడేసిందని అన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఆటో కార్మికుడు ప్రతిరోజు వెయ్యి నుండి 2000 సంపాదించేవారని, ఇప్పుడు 500 రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో కార్మికులను ఆదుకునేందుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిన ఒక్క పైసా ఇవ్వలేదని అన్నారు. కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించేందుకు కేటీఆర్ తన సొంత ఖర్చులతో ప్రతి ఆటో కార్మికుడికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో కార్మికులకు 12000 జీవనభృతిని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



## దివంగత జర్నలిస్టు కూతురిపెళ్ళికి సహచరుల చేయూత

**- రూ.25వేల ఆర్థికసహాయం అందించిన ప్రెస్ క్లబ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దివంగత టివి జర్నలిస్ట్ జనగామ నిరంజన్ కూతురి వివాహానికి సహచర జర్నలిస్టులు మేనమామలయ్యారు. రూ. 25వేలు ఆర్థిక సహాయం అందించి తోటి జర్నలిస్టు పట్ల తమ సేవానిరతిని చాటారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం నిరంజన్ సతీమణి ఉమారంజన్, కుమారుడు అనుదీప్ ఇతర కుటుంబ సభ్యులను కలిసి సేకరించిన నగదును అప్పగించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలు టివి జర్నలిస్టుగా పనిచేసిన నిరంజన్ ప్రజా సమస్యలను, అవినీతిని వెలుగులోకి తీసుకువచ్చాడని గుర్తు చేశారు. 20ఏళ్ళకు పైగా జర్నలిస్టుగా కొనసాగినప్పటికీ ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనన్నారు. ఆయన మరణం తర్వాత కుటుంబ గడవడం కష్టంగా మారిందని, ఈ నేపథ్యంలో కుమార్తె వివాహం జరగనుందగా తామంతా ముందుకు వచ్చినట్లు వివరించారు. తోటి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ కట్టుబడి ఉంటుందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా నిరంజన్ కుమార్తె వివాహం ఈనెల 27న యాదగిరిగుట్ట నరసిం హస్వామి దేవస్థానంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు బొల్లబత్తుల రాజేందర్, అంకరి ప్రకాష్, కీర్తి రమేష్, లైశెట్టి రాజు, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, ముద్దసాని సమ్మయ్య, లచ్చన్న, సుధాకర్ గౌడ్, సుంకె రాజు, అవునూరి సంపత్, నాగపురి తిరుపతి, మారుపాకల అంజి, కొయ్యడ తిరుపతి,సాబీర్ పాషా,కట్ట నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెండ్

**- ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో**

**సూర్య కరీంనగర్**

హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, ఇదే పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధించే సమ్మయ్యతో పాటు, హుజురాబాద్ మండలం చెల్పూర్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేసే ఐలయ్యను సస్పెండ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.వీరిలో ప్రవీణ్ కుమార్, సమ్మయ్య మద్యం సేవించి పాఠశాలకు హాజరైనట్లు ఆరోపణలు ఉన్నాయి.ఐలయ్య అనే టీచర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం, పాఠశాల కార్యక్రమాలలో సహకరించకపోవడం, విద్యార్థులను డిస్కరేజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్న డీఈవో. ఈ ముగ్గురు ఉపాధ్యాయులు తమ ప్రవర్తన మార్చుకోకుండా పదే పదే ఇవే చర్యలకు పాల్పడటంతో కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## కూస రాజు, సతీష్‌లను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి గ్రామానికి చెందిన కూస రామన్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రామన్న కుమారులు కూస రాజు, కూస సతీష్‌లను పరామర్శించారు. రామన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజ మల్లు, నాయకులు బంగారు రమేష్, ఆరెల్లి రమేష్, ముష్కే రవి, ఏనగంటి రవి, ముస్కు మధుకర్, నేదురు రమేష్, మేడి అశోక్ గౌడ్, ముస్కు శ్రీని వాస్, ఆవుల తిరుపతి, చీర ఓదెలు, రానవేన రామస్వామి, నోముల కిరణ్, రానవేన రవి, ఆవుల రాములు, జాల్ల రాజ్ కుమార్, కొనుకటి శ్రీకాంత్, బందారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**- ఆటో కార్మికుల కష్టం గుర్తింపు పై హర్షం**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై కేటీఆర్ చిత్రపటానికి మండల ఆదర్శ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పాలాభిషేకం నిర్వహించారు. ఆటో డ్రైవర్ల అందరికీ ప్రమాద బీమా కడతానని కేటీఆర్ హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ కెసిఆర్ కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ...ఆటోలు నడవక రాష్ట్రంలో దాదాపు 170 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.

# కల్లూరు సర్వరాజు పల్లె గ్రామాల ప్రజలు బస్సు కోసం ఎదురుచూపులు

## - కనికరించని ఆర్టీసీ అధికారులు - కల్లూరులో గ్రామస్తులు ధర్నా

**సూర్య కోరుట్ల రూరల్**



కల్లూరు సర్వరాజ్ పూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలని మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకుడు, గ్రామ ప్రజలు ధర్నా. కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామములో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్లూరు సర్వరాజు పల్లి గ్రామ ప్రజలు బస్సు ప్రయాణానికి నోచుకోవడం లేదని మాజీ సర్పంచ్ అంజయ్య అన్నారు విషయానికొస్తే కళ్ళు సర్వరాజు పల్లి గ్రామాలకు ఉదయం ఒక ట్రిప్పు సాయంత్రం ఒక ట్రిప్పు పాఠశాలలకు వెళ్లే బస్సులు తప్ప వివిధ పనుల నిమిత్తం కోరుట్లకి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో రెండు గ్రామాల ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవలసి వస్తుంది గారికి ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినా వారు మాత్రం మేము తెలంగాణలో లేమా మాకు ఉచిత సౌకర్యం వద్ద అని మాజీ సర్పంచ్ అంజయ్య టిఆర్ఎస్ ప్రభుత్వంలో నాలుగు ట్రిప్పులు బస్సులను చేయమని ఇప్పుడు ఇలా ఎందుకు చేస్తున్నారని వారు వాపోయారు.వెళ్లడానికి కొత్తగా బస్సు ఉచిత పథకాన్ని ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా. మా యొక్క కల్లూరు మరియు సర్వరాజు పూర్ గ్రామాలకు ఆ యొక్క సౌకర్యం ఇప్పటికీ లేదని. గ్రామ మాజీ సర్పంచ్ వన తడపుల అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 రోజుల నుండి. పలుమార్లు డిపో మేనేజర్ గారిని కలిసి. వినతి పత్రం సమర్పించి స్థానిక ఎమ్మెల్యే గారు కూడా. బస్సు నడపాలని. చరవానిలో మాట్లాడిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని గమనించిన గ్రామస్తులు స్థానిక గ్రామపంచాయతీ దగ్గర తమ గ్రామానికి బస్సు నడపాలని. రెండు గ్రామాల ప్రజలు ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ అధికారులను కోరారు. మేము రాయికల్ వెళ్లాలన్న రెండు కిలోమీటర్లు నడవవలసి వస్తుందని. అలాగే కోరుట్లకి వెళ్లాలన్న రెండు కిలోమీటర్లు వెళ్లి బస్సు ఎకవలసి వస్తుందని, మా యొక్క రెండు గ్రామాల మహిళా సోదరీమణుల దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండి అయినా మండలంలోని జోగిన్‌పల్లికి ఎలా వెళుతుందో మా గ్రామానికి కూడా అదేవిధంగా అన్ని ట్రిప్పులు ఇటు కోరుట్లకి వెళ్లిన అటు రాయికల్ వెళ్లిన కల్లూరును సర్వరాజుపూర్ కలుపుకొని, వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు మా యొక్క గ్రామంలోని మోడల్ స్కూల్‌కు విద్యార్థుల సౌకర్యార్థం కోసమే, బస్సులు రావడం జరుగుతుంది కానీ గ్రామంలోలోని మహిళా సోదరీమణులు మరి ఇతరుల కోసం బస్సు నడపడం లేదని వాపోయారు. ఆదివారం సెలవు లాగా ఆర్టీసీ కూడా రావడం లేదు. ఆదివారం పిల్లలు రారు కాబట్టి ఆర్టీసీ కూడా రావడం లేదని మహిళలు అడిగారు. ఈ కార్యక్రమంలో నక్క బుద్దయ్య నరేష్ గంగాధర్ మనోజ్ కృష్ణ సాయి అజయ్. మహిళలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ విషయమే డిపో మేనేజర్ తో చరవాణి ద్వారా మాట్లాడి వారి స్పందన బస్సు రాక కొరకు ఎదురు చూస్తామని, అంజయ్య జయ అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం పేస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పేస్ అధ్యక్షులు ఎలిశెట్టి భూమారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం 44 కిలోలు తూకం వేసేదని కానీ ప్రజా ప్రభుత్వంలో 41 కిలోలతో మాత్రమే తూకం వేయడం జరుగుతుందని కావున రైతులు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం అని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఎకరాకు సుమారు 5000 రూపాయల వరకు రైతులు లాభం పొందుతున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో వరిధాన్యం గ్రేడ్ ఏ 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయలుగా మద్దతు ధర అందజేస్తుందని సన్న రకం ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నారు తెలిపారు. కావున కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలు ప్రజాపాలనపై సంతృప్తిగా ఉన్నారని అందుకు నిదర్శనమే ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.. ఆపదలో ఉన్నవారెందరికో ప్రాణదానం

**సూర్య కోరుట్ల టౌన్**




రక్తదానం.. ఆపద సమయాల్లో ప్రాణదానం లాంటిదని కోరుట్ల లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు.గురువారం కోరుట్ల పట్టణంలో మెగా రక్తదాన శిబిరంలో వెటర్నరీ విద్యార్థులు,కళాశాల సిబ్బంది రక్తదానం చేశారు. రక్త దానమే మహాదానం మన యువత చూపిన మహోన్నత సేవ,మెగా రక్తదాన శిబిరాలు సద్వినియోగం చేసుకొని కరుణ,హృదయం,మానవిశ్వాన్ని చాటి చెప్పాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320G వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గుంటుక చంద్రప్రకాశ్,వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, డీఎం హెచ్ ఓ ఎల్. శ్రీనివాస్,అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ మంచికట్ల,కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల జీవన్ రెడ్డి,కార్యదర్శి ఎలేటి లక్ష్మా రెడ్డి,ట్రెజరర్ నల్లా గంగాధర్‌లు మాట్లాడుతూ రక్త దానం చేసే పవిత్రమైన పనిలో ముందున్న విద్యార్థులు,సిబ్బంది,లయన్ సభ్యులకు,సేకరించిన రక్త యూనిట్లను రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జగిత్యాల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు తరలించేందుకు పునరంకితమైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ అల్లాడి ప్రవీణ్,మంచాల జగన్,గుంటుక మహేష్,అజయేందర్ రావు,వనపర్తి చంద్రం,కొమ్ముల జగపతి రెడ్డి,పిడుగు గుణాకర్ రెడ్డి,గాజంగి నాగభూషణం, ధనుంజయ్ కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మానవత్వం కరుణిస్తే...దక్కేనేమో పునర్జన్మ!?

**- యువకుడి మృతిపై విచారం**

**సూర్య వేములవాడ:**

వేములవాడ పట్టణంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం డ్రైనేజీలో పడి గోవింద్ అభినవ్ మృతిచెందిన సంఘటనపై విషాద ఛాయలు నెలకొన్నాయి. కాగా, ఈ సంఘటన సీసీ కెమెరా ఫుటేజ్‌లో రికార్డయింది. ఇదిలావుంటే, మృతుడు డ్రైనేజీలో పడ్డ దృశ్యాన్ని పక్క నుండే వెళుతున్న మరో వాహనదారుడు చూసి చూడనట్లు అక్కడి నుండి జారుకున్నాడు. ఆ వాహనదారుడు మానవత్వంతో సహాయక చర్యలు చేపట్టి ఉన్నట్లయితే, చావుబ్రతుకుల అంచుపై పడివున్న యువకుడికి పునర్జన్మ దక్కేదేమోనని పట్టణ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ఈ సంఘటనపై ఆ వాహనదారుడు మానవత్వం మరిచిన తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి 5 లక్షలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలికల కోసం అత్యాధునిక సౌకర్యాలతో కూడిన టాయిలెట్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈవో మల్కా యశస్వి ఆధ్వర్యంలో ఉన్న దాస్ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ సొంత నిధులతో దాదాపు ?5 లక్షల వ్యయంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టింది.ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధి పట్ల సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అదే దిశగా తురకల మద్దికుంట పాఠశాలలో గురువారం రోజున నిర్మాణ పనులు ప్రారంభించామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత దృష్ట్యా ఈ టాయిలెట్లు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులత, ఉపాధ్యాయులు, దాస్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కోర్టుకు ఎమ్మార్పీఎస్ నాయకులు గురు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు,2022లో మల్యాల ఎక్స్ రోడ్ రహదారి దిగ్బంధం కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులైన మీసాల సాయిలు, నక్క సతీష్, సురుగు శ్రీనివాస్, బొల్లె అనిల్, నలువాల వినోద్ లుపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేయగా, ఆ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన జువ్వాడి

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణ సినారె భవనంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ పార్టీలకతీతంగా ఇండ్లను అందజేస్తోందని, నిర్మాణాలు వేగంగా ప్రారంభిస్తే దశలవారీగా నిధులు ఖాతాల్లో జమవుతా యని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరిమిత సంఖ్యలోనే ఇళ్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం కోరుట్ల నియోజకవర్గంలో 3500 ఇంది రమ్మ ఇండ్ల పత్రాలు ఇప్పటికే పంపిణీ చేశామని గుర్తు చేశారు. అలాగే ఇంటి నిర్మాణం త్వరగా ప్రారంభించే లబ్ధిదారుకు 10,116 రూపాయలను ఆడబిడ్డ కట్నంగా అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, వాసిద్, లింబాద్రి శంకర్ గౌడ్, నర్సయ్య, నవీన్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని మాధపూర్ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార శాఖ సహకారంతో రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తీరణ అధికారి అన్వేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని దీనికి గాను ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు అంస్తుందని ఒక ఆయిల్ పామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుందని సబ్సిడీ పోను రైతులు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఈ అవకాశాన్ని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే ఆయిల్ పామ్ పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 4200 చొప్పున 4 సంవత్సరాల వరకు సబ్సిడీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు, ఈ పంటకి చీడపీడల సమస్య చాలా తక్కువ అని వడగండ్ల వానకి ఎటువంటి నష్టం ఉండదని, కోతుల సమస్య కూడా ఈ పంటకు ఉండదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలైన కోకో, వక్క వంటి పంటలు పెట్టుకోవడం వలన ఒకే భూమిలో అధిక ఆదాయం పొందవచ్చని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు, సంప్రదాయం పంటల సాగుకు బదులుగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందవలసిందిగా కోరుతూ, ఉద్యాన శాఖకి వెంటనే దరఖాస్తులు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో Aeo రాఘవేంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ CEO రాజేందర్, రైతులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో మావోయిస్టులను హతం చేయడం దుర్మార్గం

**- నక్సలైట్లు ఉంటే దేశాన్ని దోచుకోవడం వీలు కాదని ఎన్కౌంటర్ చేపిస్తున్నారు**

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీకి సిద్ధం**

**- సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

చిగురు మామిడి మండల కేంద్రంలోని సిపిఐ మండల సమితి కార్యాలయం ముస్కురాజిరెడ్డి స్మారక భవన్లో గురువారం విలేకరుల సమావేశంలో సిపిఐ సీనియర్ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో దేశంలో భూస్వాములు,పెత్తందారులు, దేశ్ ముక్ చేతుల్లో పరిపాలన కొనసాగితే,నేడు ప్రజాస్వామ్యంలో బడా బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రజాస్వామ్య ముసుగులో పరిపాలన కొనసాగుతుందని, దేశంలో నక్సలైట్లు ఉంటే పెత్తందారుల ఆటలు సాగవని, దేశాన్ని అలకగా దోచుకోవచ్చని, బడాబడా కాంట్రాక్టర్ల ఇష్టానుసారంగా డబ్బు కూడా పెట్టుకోవచ్చు అని నక్సలైట్లు ఉన్నన్ని రోజులు దున్నేవాడిదే భూమి అంటూ భూమి కొరకు పోరాటం చేసి భూమిలేని నిరుపేదలకు భూమి పంచిన నక్సలైట్లను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మాట్లాడే స్వేచ్ఛ ప్రశ్నించే హక్కులు కలిగాయని కానీ నేటి పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రజల హక్కులను హరిస్తున్నారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్గఢ్ లో ఇతర ప్రాంతాల్లో అనేక మంది మావోయిస్టులను చంపారని, ఈనెల 27,28 తేదీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల డీజీపీ,ఐజీల సమావేశం ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో జరపాలని చూస్తున్నారని,ఆ సమావేశాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించి, ప్రధాని నరేంద్ర మోదీ ముగుస్తారని తెలిసిందని, మావోయిస్టులను పూర్తిగా అంతం చేయాలనే



కుట్ర జరుగుతుందని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు పాల్పడడం మంచిది కాదని, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన చెప్పు విసిరితే ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకో లేదంటే కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అనుమానం కలుగుతుందని, పాలకులకు నచ్చితే ఒక విధంగా నచ్చకపోతే మరొక విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య పరిపాలనలో మంచిది కాదని, ఇలాగే పరిపాలన కొనసాగితే,నియంతృత్వ ఫ్యూడల్ వ్యవస్థ మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయనే అనుమానం కలుగుతుందని,ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయన్నారు.పార్టీలు ఫిరాయించిన ఎమ్మెల్యే లపై చర్యలు లేవని,స్పీకర్కు ఇష్టం ఉంటే పెండింగ్ లో పెట్టడం,ఇష్టం లేకుంటే తీసివేయడం జరుగుతుందన్నారు.దేశంలోని ప్రజాస్వామ్యం నాలుగు కాలాలపాటు ఉండాలంటే ప్రగతిశీల,లౌకిక శక్తులు,వామపక్షాలు ఏకమై ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా కేంద్రం నుండి రావాల్సిన నిధులు నిలిచిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలని, రిజర్వేషన్ల పెంపు బిల్లు గవర్నర్,రాష్ట్రపతి వద్దకు పంపితే ఆ బిల్లు పెండింగ్ ఉండడం మూలంగా ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు ఎదురవుతున్నాయని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మరియు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైతేనే రిజర్వేషన్ల పెంపుకు సాధ్యమవుతుందని కానీ బిజెపి ఎటు తేల్చకపోవడం అన్యాయమని, రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం అన్ని పక్షాలతో పాటు బీసీ సంఘాలను ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు.కాంగ్రెస్ పార్టీతో సిపిఐ ఇప్పటికీ మిత్రపక్షంగానే ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారు పిలిస్తే చర్చిస్తామని,నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఐ ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీ చేస్తుందని, చిగురుమామిడి మండలంలో అన్ని గ్రామాల్లో సిపిఐ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని,తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభ విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రచార జాతాలు జరుగుతున్నాయని, జోడేఘాట్ లో ప్రారంభమైన జాత ఈ నెల 21న భద్రాచలంలో ముగియనుందని చాడ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,మావురపు రాజు, తేరాల సత్యనారాయణ, బూడిద సదాశివ,మండల సహాయ కార్యదర్శి పైడిపెల్లి వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,మాజీ సర్పంచ్ గోలీ బాపు రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు రాకం అంజవ్వ తదితరులు ఉన్నారు.

## ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లు వన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో మోసం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లు వన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో మోసం చేయడం కాదని, బ్యాక్ డేట్తోనే ప్రమోషన్లు అమలు చేయాలని టిబిజికెఎస్ ఆర్జీ-3బ్రాంచ్ సెక్రెటరీ గండి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ సింగరేణికి పెద్దకొడుకులుగా బాధ్యతలు నిర్వహించే ఆపరేటర్లు గత 7 సంవత్సరాలుగా వేచి చూస్తున్న గ్రేడ్ ఆశలపై సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రస్తుతం అసంపూర్ణ నిర్ణయంపై నీళ్లు చల్లుతోందని, ప్రమోషన్లను 'వన్ టైమ్ సెటిల్మెంట్' పేరుతో ప్రకటించి, బ్యాక్ డేట్ ప్రయోజనాలను విస్మరించడం అనేది ఉద్యోగులను మోసం చేయడమే అవుతుందని ఆరోపించారు. బ్యాక్ డేట్ తో అమలు చేయుట ఈ నెల 18వ తేదీ నుంచి జరిగిన ఈపీ ఆపరేటర్ 'డి' గ్రేడ్, 'సి' గ్రేడ్ ప్రమోషన్లను బ్యాక్ డేట్తో అమలు చేయాలని, చాలా సంవత్సరాలుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన ఉద్యోగులందరికీ, ఎప్పుడైతే ప్రమోషన్ రావాల్సి ఉందో ఆ పాత తేదీ (బ్యాక్ డేట్) నుండే ప్రమోషన్లను అమలు చేయాలని అన్నారు. సీనియారిటీ భద్రత బ్యాక్ డేట్ అమలు చేయకపోతే, ఉద్యోగులు కోల్పోయిన సీనియారిటీని, తద్వారా ప్రొబేషన్ పీరియడ్లో లేదా తరువాత ప్రమోషన్లలో కోల్పోయే అవకాశాలను సింగరేణి యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలని, ఆర్థిక ప్రయోజనాలు విడుదల బ్యాక్ డేట్తో ప్రమోషన్లు అమలు చేయడం ద్వారా వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు (ఎరియర్స్), పెరిగిన జీతం ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి లో పి.ఆర్.పి పై రిలే నిరాహార దీక్షలకు సన్నాహాలు

**- పోలీసుల అనుమతి కై వినతి పత్రాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి సంస్థలో పనిచేసే అధికారులు తమ పి.ఆర్.పి చెల్లింపు కోసం నిరసనలు చేపట్టడానికి సిద్ధం అయ్యారు. ఈ మేరకు ఆర్జీ-1 ఏరియా, భూపాలపల్లి ఏరియా అధికారుల సంఘం నాయకులు ఆ ప్రాంత సీఐలకు, ఎస్ఐలకు వినతి పత్రాలు అందజేశారు.సింగరేణి సంస్థలో ఈ నెల 24వ తేదీ నుంచి అధికారులు రిలే నిరాహార దీక్షలు, డిసెంబర్-01 వ తేదీ నుంచి వర్క్ టు రూల్ నిరసన వ్యక్తం చేయడానికి సిఎంఓఏఐ అధికారుల సంఘం నిర్ణయించింది. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని 08.03.2025, 17.03.2025, 16.06. 2025 తేదీల్లో వినతిపత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. న్యాయ స్థానం ఆదేశాల ప్రకారం 2007-08 నుండి 2013-14 వరకు పెండిం గ్లో ఉన్న బకాయిలతో పాటు, 2022-23, 2023-24 సంవత్సరాలకు పి.ఆర్.పి ని సకాలంలో చెల్లించాలని,40,000 మంది ఎన్ సిడబ్ల్యూఏ ఉద్యోగులతో సమానంగా 2300 మంది ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ఉచిత విద్యుత్, ఐఐటి/ఐఐఎం ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ప్రయోజనాలను మొదటి నుండి అమల్లోకి వచ్చేలా చూడాలని, కార్య నిర్వాహక పదోన్న తులు, బదిలీలను నియంత్రించే పారదర్శక విధానాన్ని అమలు చేయాలని డిమాం డ్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్ష, డిసెంబర్-01వ తేదీ నుంచి వర్క్ టు రూల్ అమలులో ఉంటుందని అధికారుల సంఘం నాయకులు తెలిపారు.

## గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలి

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమారి**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్లోని వివిధ యాజమా న్యాల గురుకులాలలో సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహి స్తున్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గురుకుల పాఠశాల అని వేళలు విధినిర్వర్తిస్తున్న విద్యార్థులను శారీ రకంగా మానసికంగా ఇబ్బందిగా మారిందని,వెంటనే మార్పు చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,భోదనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని, గురుకులా లలో విధులు నిర్వహిస్తున్న గెస్ట్,పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులం దరికి 12 నెలల వేతనం మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు పని భారం అధికంగా ఉన్నందున పారిటీ స్కేల్స్ మంజూరు చేయాలని, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నైట్ డ్యూటీలలో ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనలు పునః పరిశీలిం చాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఐదు డి.ఎల్ అని వెంటనే విడుదల చేసి,పిఆర్సిని ప్రకటించాలన్నారు. సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహా యింపు కోరారు.వివిధ కేజీబీవీ లలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయు లందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలి కేజీబీవీ సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి జావిద్, జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మి లకన్ బాబు పాల్గొన్నారు.



## హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం

**- తిప్పారపు సంపత్**

**సూర్య, హుజూరాబాద్**



ఆపరేషన్ ఖగార్ పేరుతో బిజెపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించిందని, మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ బూటకం అని టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అర్బన్ సిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర కమిటి సభ్యుడికి తనతో అడివిలో రక్షణగా ఉండవలసిన వారు 28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారని అన్నారు.హిడ్మాతో పాటు అందరు దొరికారు కానీ హిడ్మాను, వారి భార్యను, ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే చీకటి పాలన చేస్తుంటే ఎవరు కాపాడుతారని అన్నారు.పీడిత ప్రజల కోసం, గిరిజన, హరిజనుల కోసం, వారికి కనీస కూడు, గుడ్డ, నీడ కావాలని గత 20 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంటే ఆ సమస్యను అమిత్ షా, మోదీ లాంటివారు పరిష్కరించకుండా ఆ సమస్యపై పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమి పాలన అని అన్నారు. కేంద్ర కమిటి సభ్యులు హిడ్మాను కావాలనే పట్టుకొని హింసించి చంపారని, ఇది బిజెపి ప్రభుత్వానికి, పీడిత ప్రజల కోసం పని చేసిన వారిని కాపాడవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఉందని, ఒకవైపు లొంగిపోవడానికి వచ్చినా కూడా వారిని చంపడం బిజెపి కిరాతక పాలనకు నిదర్శనం అన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను ఆర్ఐ రేవంత్ రెడ్డి గ్రామ పాలన అధికారి రాజేష్లు పట్టుకున్నట్లు తహసిల్దార్ వరప్రసాద్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్ల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కోమటి కొండాపూర్కు రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని తాసిల్దార్ కార్యాల యంకు తరలించినట్లు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నటువంటి ట్రాక్టర్కు 10,000 జరిమానా విధించినట్లు ఎమ్మార్వో వరప్రసాద్ తెలిపారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**- రైతులకు సరిపడ టార్పాలిన్ను అందించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాల ని సిపీఐ జిల్లా కార్య దర్శి తాండ్ర సదా నందం అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని అప్పన్న పేటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి,సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నీటి వసతి ఏర్పాటు ఏర్పాటు చేయా లని అన్నారు. అలాగే సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని డిమాండ్ చేశారు. వాతావరణం మార్పులతో రైతులకు ఇబ్బందులు అయ్యే అవకా శాలు ఉన్నాయని రైతులను ఇబ్బందులు పెట్టకుండా త్వరితగతిన కొను గోళ్లు చేపట్టాలన్నారు. వారి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.